నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం 23-11-2023 పేజీలు7
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## నేడు ఉపమాక వెంకన్నకు ప్రత్యేక పూజలు తరలిరానున్న భక్తులు



ఉపమాక ఆలయంలో స్వామివారి నిజరూపం

నక్కపల్లి, నవంబరు 22, మేజర్‌న్యూస్:కార్తీక శుద్ధ ఏకాదశి రోజున విష్ణాలయాలను దర్శించుకుంటే ఎంతో మంచిదని భక్తులు భావిస్తుంటారు. ఈ నెల 23 గురు వారం కార్తీకమాసం ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తు లు ఉపమాక వెంకన్న ఆలయాన్ని దర్శించుకోవడానికి మిగతా 2లో

# ఎకో వైజాగ్‌ను ప్రోత్సహించాలి

### పధాని అదనపు కార్యదర్శి అతీష్ చంద్ర

### జీవీఎంసీ పరిధిలో వెయ్యి మొక్కల నాటివేత



విశాఖపట్నం, నవంబర్ 21, మేజర్‌న్యూస్: విశాఖను పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని ప్రధాని మంత్రి అదనపు కార్యదర్శి అతీష్ చంద్ర, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గత జూన్ 5న ప్రారంభించిన 'ఏకో వైజాగ్' విజయవంతమైందని అధికారులు గుర్తు చేశారు. అందులో భాగంగా ఏకో గ్రీన్ పేరిట పచ్చదనాన్ని పెంపొం దించేందుకు గ్రీన్ మై - స్ట్రీట్ నినాదంతో 10వేల మొక్కల్ని నాటేందుకు సంకల్పించామన్నారు.

8జోన్లలో తొలిసారి 9వ వార్డు, హనుమంత వాక కూడలి, బీఆర్టీఎస్ రహదారిలో బుధవారం 1000 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో ఔషధ గుణాలున్న మొక్కల్ని నాటేందుకు కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. స్థానిక కార్పొరేటర్లుమాట్లా డుతూ 9, 10, 11, 12, 13, 6వ వార్డుల పరిధిలో మొక్కలు నాటుతామన్నారు. కార్యక్రమానికి గత కమిషనర్ లక్ష్మీశ కూడా హాజరు కావడం గమర్హాం. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కార్పొరేటర్ స్వాతి దాస్, జీవీఎంసీ ఉద్యానవన విభాగ డీడీ దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండియా-ఆస్ట్రేలియా టీ-20 మ్యాచ్‌కు సర్వం సిద్ధం



### 3వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

### ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

### ప్రాక్టీస్ మొదలెట్టిన క్రికెటర్లు

విశాఖపట్నం, నవంబర్ 22, మేజర్ న్యూస్ : విశాఖలో ఈ నెల 23న జరగనున్న ఇండియా-ఆస్ట్రేలియా టీ-20 క్రికెట్ మ్యాచ్కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏసీఏ-వీడీసీఏ ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న మ్యాచ్కు సంబంధించి జిల్లా యాంత్రాంగం పూర్తి ఏర్పా ట్లు చేపట్టింది. సుమారు 3వేల మంది సిబ్బందితో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ, మల్లికార్జున, పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్, ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి తదితరులు గ్రౌండ్ను పరిశీలించి, ఏర్పాట్లపైనా పలుమార్లు సమీక్షించారు. ట్రాఫిక్ ఆంక్షలు కూడా మొదలు కానున్నాయి. అంతర్జాతీయ మ్యాచ్ను దృష్టిలో ఉంచుకొని ఆర్గనైజింగ్ కమిటీ కూడా ఆఖరిసమావేశం ముగించింది. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యో గుల సమన్వయంతో ఎలాంటి %ణ% లోటుపాట్లు లేకుండా అవసరమైన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ ఎ.మల్లికార్జున ప్రకటించారు. ట్రాఫిక్ను దృష్టిలో పెట్టుకుని వాహనాలన్ని దారి మళ్లిస్తామని, ఇందుకోసం ప్రత్యేకంగా మిగతా 2లో



## దారులన్నీ స్టేడియం వైపే..!

క్రికెట్ టికెట్లు ఉన్న వారికే మార్గంలో అనుమతి-హెవీ వెహికల్స్‌కు అనుమతి లేదు-ఆల్కహాల్ తాగిన వారికి స్టేడియంలోకి నో 2లో

నేడు రాత్రి 7 గంటల నుంచి 11 వరకూ మ్యాచ్-నెట్ ప్రాక్టీస్ చేసిన ఇరు జట్లు

## గోకపేటలో పాఠశాల భవన నిర్మాణానికి కొలగట్ల



విజయనగరం బ్యూరో, నవంబర్ 22, మేజర్‌న్యూస్: శంకుస్థాపన. నగరంలోని 38వ డివిజన్ గోకపేటలో రౌండ్ టేబుల్ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన పాఠశాల భవన నిర్మాణా నికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేశారు. ముందుగా రౌండ్ టేబుల్ ప్రతినిధులు భూమి పూజ చేసి అనంతరం సర్వదే వతారాధన చేపట్టారు. నగరంలో మూడవ భవనంగా నిర్మిస్తున్న రౌండ్ టేబుల్ ప్రతినిధులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మిగతా 2లో

## ప్రతి విద్యార్థి లక్ష్య నిర్దేషణ చేసుకోవాలి

### వైయస్సార్సీపి సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ

నరసన్నపేట,నవంబర్22,మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని అది సాధించేందుకు అలుపెరగని కృషి చేయాలనీ, వైస్సార్సీపీ సి ఈ సి సభ్యురాలు ధర్మాన పద్మప్రియ అన్నారు. నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం స్థానిక ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఎస్ వి సి టి మరియు భవిష్యత్ ట్రస్ట్ లు కలిసి నిర్వహించిన కెరీర్ ఫేర్ కార్యక్రమం లో పద్మప్రియ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి విద్యార్థికి ఉపయోగ పడేవిధంగా విభిన్న విభాగాల నుండి మేధావులను తెచ్చి విద్యార్థులకు, తగు సూచనలు సలహాలు ఇవ్వటం ద్వారా ట్రస్టులు మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నాయని ధర్మాన పద్మప్రియ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు ఎస్ వి సి టి ముద్రించిన పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురలీధర్, చింతూరామారావు, రాజపు అప్పన్న, కోరాడ చంద్రభూషణ గుప్త, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ స్వామి,ఆర్ ఐ ఓ దుర్గారావు, డి. ఈ. ఓ. వెంకటేశ్వరరావు




నావెల్ కామండర్ కే ఎల్ రావు, జీమ్స్ ప్రొఫెసర్ ఆర్ అరవింద్, భవిష్యత్ సి ఈ ఓ విజయకృష్ణ, డాక్టర్ గోలివి మోహన్, ఎస్ వి సి టి ప్రతినిధులు, కె. రవీంద్రనాథ్, సదాశివుని క్రిష్ణ, డి రమేష్, ఎస్ రామారావు, కరుణశ్రీ,వ్యవసాయ మండలి చైర్మన్ సిమ్మ నేతాజీ, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఫ్రీడరిక్, కె. శ్రీదేవి, నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సమస్యలకు తక్షణ పరిష్కారం

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

పార్వతీపురం,నవంబర్22,మేజర్‌న్యూస్: జిల్లా పరిధిలో ఓటర్ల నమోదు తొలగింపులు చేరికలు ఇతరత్రా సమస్యలన్నింటిపై తక్షణ పరిష్కారం చేపడతామని వివిధ పార్టీ నాయకులు దృష్టిలో ఏమైనా సమస్యలు కనిపిస్తే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం ఉదయం తన కార్యాలయంలో వివిధ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ వెంకట్రావు తో కలిసి ఓటరు నమోదు, ఎన్నికల ప్రక్రియపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధన వల్ల మేరకు ప్రక్రియ అంతా సజావుగా జిల్లాలో కొనసాగుతుందని అన్నారు. ఎన్నికల విధుల్లో కమిషన్ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించబడుతున్నాయని అలా కాకుండా ఎక్కడైనా పొరపాట్లు జరిగితే సిబ్బందికి పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల తలపెట్టిన ఈవీఎం మిషన్లో తనిఖీ కార్యక్రమం పారదర్శకంగా చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు ఈసీ ఆదేశాలతో రెండమజేషన్ చేస్తామని అన్నారు.సంచార వాహానాల ద్వారా ఈ వియంలోపై అవగాహన..జిల్లాలో మారుమూల గ్రామాల్లో ఎన్నికల నాట




ఈవీఎం మిషన్లో వాడకంపై సంచార వాహనంతో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు ఈ వాహనాల ద్వారా దృశ్య శ్రవణ యంత్రాలను అమర్చి ప్రజల్లో ఎన్నికల పట్ల అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 20252 ఓట్లను చేర్చడం జరిగిందని, 21573 ఓట్లను తొలగించడం, మరి 77018 ఓట్లలో వివరాలు మార్పులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.డిసెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం..వచ్చేనెల డిసెంబర్ 23 తేదీలలో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం ఆయా పోలింగ్ బూతుల పరిధిలో చేపట్టనున్నట్లు ఇప్పటికీ ఓటరుగా నమోదు కావడం అంతా ప్రత్యేక క్యాంపు ల ద్వారా మిగతా 2లో

# లారీని ఢీకొట్టిన స్కూల్ ఆటో

### 8 మంది చిన్నారులకు గాయాలు-ఒకరిద్దరి పరిస్థితి విషమం...ఒక పాప సురక్షితం-పోలీసుల అదుపులో లారీ డ్రైవర్, క్లీనర్-రాజకీయ నేతల పరామర్శలు

విశాఖపట్నం, నవంబర్ 22, మేజర్‌న్యూస్ : పిల్లలను స్కూలుకు తీసుకెళుతున్న ఆటోను ఓ ట్రక్కు వేగంగా ఢీ కొట్టింది.. దీంతో ఆటో బోల్తా పడగా అందులోని చిన్నారులు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. విశాఖపట్నంలో బుధవారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఎనిమిది మంది చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం తర్వాత ట్రక్కు డ్రైవర్, క్లీనర్ పరారయ్యేందుకు ప్రయత్నించగా.. చుట్టుపక్కల ఉన్న ఆటో డ్రైవర్లు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ప్రమాదానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. గాయాలపాలైన చిన్నారులు బేతని స్కూలు విద్యార్థులు. విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని సంగం శరత్ జంక్షన్ వద్ద ఈ ప్రమాదం జరిగింది.







రైల్వే స్టేషన్ నుంచి వేగంగా వస్తున్న ట్రక్కు, డైమండ్ పార్కు నుంచి వస్తున్న స్కూలు పిల్లల ఆటోను ఢీ కొట్టింది. దీంతో ఆటో రెండు చుట్లు తిరిగి బోల్తా పడింది. లోపల ఉన్న స్కూలు పిల్లలు ఎగిరి బయటపడ్డారు. గాయాలపాలైన చిన్నారులను స్థానికులు హుటాహుటిన స్థానికంగా ఉన్న సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ట్రక్కు డ్రైవర్, క్లీనర్ ను అదుపులోకి తీసుకున్నారు. గాయపడ్డ విద్యార్థులలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, మిగతా పిల్లల ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించారు. ప్రమాద విషయం తెలిసి విద్యార్థుల తల్లిదండ్రులు ఆసుపత్రికి పరుగులు పెట్టారు. గాయాలతో ఆసుపత్రి బెడ్ మీద ఉన్న చిన్నారులను చూసి కంటతడి పెట్టారు. వారి రోదనలతో ఆస్పత్రి ప్రాంగణం హృదయ విదారకంగా మారింది. ఎనిమిదో తరగతి మళ్ల వాణి జయరాం, పదో తరగతి మిగతా 2లో

## భువనేశ్వరి, పురంధేశ్వరి ఇద్దరూ వెన్నుపోటు సిస్టర్స్

### శిఖండి రాజకీయాలు మానండి చంద్రబాబూ..

### ఎమ్మెల్సీ వరుదు కల్యాణి




విశాఖపట్నం, నవంబర్ 22, మేజర్ న్యూస్: సీఎం వైఎస్ జగన్ మోహ న్‌రెడ్డి కుటుంబంపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఊరుకోమని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి హెచ్చరించారు. సీఎం జగన్ కాలిగోటికి కూడా సరిపోని వ్యక్తులు ఈరోజు మాట్లాడటం సిగ్గుచేటు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. 'టీడీపీ తిరిగి పాలనలోకి రాదని తేలిపోయింది. వైఎస్సార్‌సీపీ చేపట్టిన బస్సు యాత్ర విజయవంతమైన తీరు బట్టి టీడీపీ ఓటమి ఖాయమని తెలిసిపోయింది. ఆడవాళ్లను అడ్డం పెట్టుకుని మిగతా 2లో

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

### విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి




వేపాడ,/ విజయనగరంబ్యూరో, నవంబర్ 22, మేజర్‌న్యూస్: జిల్లా అంతటా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. వేపాడ మండల కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేంద్రీయ ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలైనవని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించాలని

# దక్షిణం'లో ఎటు చూసినా జనం.. జనం..

### 'ఉత్సాహంగా సామాజిక సాధికార బస్సు యాత్ర

(సూర్య బ్యూరో-విశాఖపట్నం)

విశాఖ దక్షిణంలో ఎటు చూసినా జనం.. అందరి ముఖాల్లో ఆనందమే. వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఉవ్వెత్తున ఎగసి ఉత్సాహంగా సాగింది. నడకదారిలో కొందరు... వాహనాల్లో(బైక్‌లు, కార్లు, ఆటోలు) మరికొందరు.. బుధవారం మధ్యాహ్నం డైమండ్ పార్కు నుంచి ప్రారంభమైన ఈ బస్సు యాత్ర భారీ ర్యాలీగా రైల్వే స్టేషన్ రోడ్ వయా గోకుల్ రోడ్, మనోరమ



## నేడు ఉపమాక వెంకన్నకు ప్రత్యేక పూజలు తరలిరానున్న భక్తులు

(మొదటి పేజీ తరువాయి)

రానున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆలయం భక్తులతో కిటకిటలాడనుంది. తె ల్లవారుజామున 4 గంటలకే కొండపై వున్న స్వామి నిజరూపానికి పంచామృతాభిషేకం చేసి, ధూప, దీప నైవేద్య, నీరాజన మంత్రపుష్పాలు సమర్పిస్తామని ఆలయ అర్చకులు చెప్పారు. కింద ఆలయంలో క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి, ఉభయదేవేరులతో కూడిన స్వామివారికి పుష్పమాలలు,పట్టుపీతాంబరాలతో అలంకరించి, నిత్య హెూమాలు,బాల, భోగ, రాజభోగ నివేదనలు చేస్తామని ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు చెప్పారు. ఇందుకోసం ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేశారు

## లారీని ఢీకొట్టిన స్కూల్ ఆటో

(మొదటి పేజీ తరువాయి)

నేతలు వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా కోరారు.

చిన్నారుల కు గాయాలు...కళ్ళు చెమర్చాయి....!

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

విశాఖపట్నంలో బుధవారం సంఘం శరత్ థియేటర్ సమీపంలో స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆటో రోడ్డు ప్రమాదానికి గురవడం అత్యంత బాధాకరమని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రమాద దృశ్యాలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయన్నారు. ఈ వీడియో దృశ్యాలు చూస్తే కళ్లు చెమర్చాయని వెల్లడించారు. ఈ ప్రమాదంలో అభం శుభం తెలియని చిన్నారులు గాయాల పాలై వారు క్షోభను అనుభవించడం చూస్తుంటే కళ్ళు చెమర్చుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రమాద ఘటనపై తక్షణమే ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులకి మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు.

ఆస్పత్రి వైద్యం ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది: వైవీ సుబ్బారెడ్డి

ఈ ప్రమాదానికి సంబంధించి సీసీ ఫుటేజీ పరిశీలిస్తే ఆటో డ్రైవర్‌దే తప్పని తెలుస్తోందని వైసీపీ ఉత్తరాంధ్ర ఇన్ ఛార్జ్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. బేతని స్కూల్ కి చెందిన 8 మంది విద్యార్థులకు ఈ ప్రమాదంలో గాయాలయ్యాయని వెల్లడించారు. వీరిలో 5 మందిని సెవెన్ హిల్స్‌లోనూ, ఈ 5 మంది లో ఇద్దరు సిస్టర్స్ వున్నారన్నారు. వీరిలో ఒక పాప సురక్షితంగా ఉన్నారని, మరో పాపకి తలపై తీవ్ర గాయమైందని దీంతో ఆ పాపకు అత్యవసరంగా సర్జరీ చేశారని తెలిపారు. ఆటో డ్రైవర్ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారని, రైల్వే ఆసుపత్రి లో మరో విద్యార్థి చికిత్స పొందుతూ న్నారని చెప్పారు. అయితే ఈ ప్రమాదాలపై ప్రభుత్వం సీరియస్‌గానే చర్యలు తీసుకుంటుందన్నారు. త్వరలోనే స్కూల్ యాజమాన్యం, ట్రాన్స్ పోర్ట్ వారికీ కౌన్సిలింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. సీ సీ ఫుటేజ్ చూస్తే ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కనపడిందని, ఇలాంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపడుతుందన్నారు. ఈ వైద్యం ఖర్చు అంత ప్రభుత్వమే భరిస్తుందని హామీనిచ్చారు.

## టీ-20 మ్యాచ్‌కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

చదువుతున్న అలహరి హాసిని ప్రియ (హెడ్ గాయం), తొమ్మిదో తరగతి చదువుతున్న గణిత గాయత్రి, 4వ తరగతి చదువుతున్న గాయత్రి చెల్లి లక్ష్య, 4వ తరగతి చదువుతున్న చార్విక్ , ఒకటో తరగతి చదువుతున్న కె. యుష్, కుషల్, ఏడో తరగతి చదువుతున్న భావేష్ తదితరులు గాయపడిన వారిలో ఉన్నారు. ఆటో డ్రైవర్ మాత్రం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించి డ్రైవర్, క్లీనర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఆస్పత్రికి అన్ని పార్టీలడీఏస్పీ స్థాయి అధికారుల్ని నియమించామని సీపీ రవిశంకర్ స్పష్టం చేశారు. ప్రత్యేక సిబ్బందికి పర్యవేక్షణ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వివిధ కూడళ్లలో ప్రత్యేక సిబ్బంది ఉంటారని సీపీ తెలిపారు. క్రికెట్ మ్యాచ్ చూసేందుకు స్టేడియానికి వచ్చే వారిని సకాలంలో స్టేడియంలోకి పంపించేందుకు పోలీసులు సహకరించాలని ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ సూచించారు. ఫుడ్ స్టాల్స్ లో నిర్దేశించిన ధరలకే ఆహారం విక్రయించే విధంగా ప్రతి స్టాల్ వద్ద సిబ్బంది ఉంటారని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తెలిపారు. స్టేడియం వద్ద ఆరు అంబులెన్సును అందుబాటులో ఉంచడంతో పాటు డాక్టర్ల బృందం, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని డాక్టర్ సుధాకర్ వెల్లడించారు. ఆఖరి సమీక్షా సమావేశంలో డీసీపీ-1 కె. శ్రీనివాసరావు, ఏసీఏ జాయింట్ సెక్రెటరీ ఎ. రాకేశ్, ట్రెజరర్ ఏవీ చలం, సీఈవో ఎంవీ శివారెడ్డి, సీఎఫ్వో ఎం.నవీన్కుమార్, అపెక్స్ కౌన్సిల్ మెంబర్లు కేవీ పురుషోత్తం రావు, ప్రసన్నకుమార్, ఎన్.గీత, వీడీసీఏ ప్రెసిడెంట్ పి.విష్ణుకుమార్ రాజు, వీడీసీఏ జాయింట్ సెక్రెటరీలు జేకేఎం రాజు, ఏపీ నాయుడు, సీపీరెడ్డి, ఏసీఏ సిబ్బంది పాల్గొన్నారు.

## గోకపేటలో పాఠశాల భవన నిర్మాణానికి కొలగట్ల

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేటర్ సంధ్యారాణి మాట్లాడుతూ తమ డివిజన్ ప్రాంతం గోకపేటలో శివీరభద్ర స్వామి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక థిలావస్థకు చేరిన పాఠశాల పరిస్థితిని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి దృష్టికి తీసుకువెళ్లేమన్నారు. దీంతో స్పందించిన ఆయన రౌండ్ టేబుల్ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారన్నారు. యువజన నాయకులు ఈశ్వర్ కౌశిక్ ప్రోత్సాహంతో రౌండ్ టేబుల్ ప్రతినిధులు పాఠశాల భవన నిర్మాణానికి ముందుకు వచ్చారన్నారు. దీంతో 32 లక్షల రూపాయలు వెచ్చించి పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గతంలో అయ్యన్నపేట, కాట వీధి ప్రాంతాలలో రెండు పాఠశాలల భవనాలను రౌండ్ టేబుల్ ప్రతినిధులు నిర్మించారన్నారు. తమ విజ్ఞప్తి మేరకు గోకపేటలో పాఠశాల నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. రౌండ్ టేబుల్ చైర్మన్ దినేష్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా తమ సంస్థ దేశవ్యాప్తంగా సేవలు అందిస్తోంద న్నారు.ఇందులో భాగంగానే శిధిలావస్థకు చేరుకున్న పాఠశాలల పునర్నిర్మాణానికి తమ వంతు సహాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్ కౌశిక్, జోనల్ ఇన్చార్జి డాక్టర్ వి ఎస్ ప్రసాద్, మండల విద్యాశాఖాధికారి రాజు, వైసీపీ నాయకులు నారాయణప్పడు, రౌండ్ టేబుల్ సంస్థ ప్రతినిధులు రాఖీ, సూర్య తేజో మూర్తి, నీలేష్ జైన్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## భువనేశ్వరి, పురంధేశ్వరి ఇద్దరూ వెన్నుపోటు సిస్టర్స్

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయం చేయడం చంద్రబాబుకి అలవాటు. చంద్రబాబు శిఖండి లాంటి వ్యక్తి. టీవీ 5, ఈనాడు, ఏబీఎన్ చంద్రబాబు ఫొటో లేకుండా ఆయన కోసం పనిచేస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ నేతలు ఎప్పుడైనా టీడీపీ నాయకుల కుటుంబ సభ్యులను విమర్శించారా?. అనవసరంగా సీఎం జగన్ కుటుంబ సభ్యులను విమర్శిస్తున్నారు. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే అస్సలు ఊరుకోమ' అంటూ హెచ్చరించారు.

**శిఖండి రాజకీయాలు మానండి చంద్రబాబూ..:**

ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచే దింపిన నాటి నుంచి చంద్రబాబుకు ఆడవాళ్లను అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని వరుదు కళ్యాణి ఆరోపించారు. ఒక శిఖండిలా వెనకుండి ఆడవాళ్లను అడ్డుపెట్టి చంద్రబాబు బాణాలు వేస్తూ ఉంటాడన్నారు. దానిలో భువనేశ్వరి, బ్రాహ్మణి, పురందేశ్వరి లాంటి వాళ్లను వాడుకుంటున్నారన్నారు. ఏపీ రాష్ట్రానికి జగన్‌గారే శాశ్వతంగా ముఖ్యమంత్రిగా ఉంటారని తెలిసి పనికి మాలిన వాళ్లు జగనన్న ఇంట్లో ఆడవాళ్ల గురించి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు అని, దమ్ముంటే ఆయనపై మాట్లాడాలన్నారు. రాజకీయ పోరాటం చేస్తున్నది జగన్ అని, మీకు దమ్ము ధైర్యం ఉంటే ఆయనపై పోరాటం చేయాలని సూచించారు.

## దారులన్నీ స్టేడియం వైపే..!

**విశాఖపట్నం, నవంబర్ 22, మేజర్‌న్యూస్ :**భారత్ ఆస్ట్రేలియా టీ 20 మ్యాచ్ కోసం పోతినమల్లయ్యపాలెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు బుధవారం నెట్ ప్రాక్టీస్ చేశాయి. కోచ్‌లు స్టేడియం పిచ్‌ను పరిశీలించారు. ఈ మ్యాచ్ చూసేందుకు క్రికెట్ ప్రేమికులు ఇప్పటికే నగరానికి చేరుకున్నారు. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన వారే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు సైతం నగరానికి చేరుకున్నారు. వీరందరి చూపు ఇప్పుడు స్టేడియం వైపే ఉంది. గురువారం అన్ని రహదారులు ఇక స్టేడియం వైపే వెళ్లనున్నాయి. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు పెద్ద ఎత్తున నిర్వహించారు. భారత్-ఆస్ట్రేలియా క్రికెట్ మ్యాచ్ సందర్భంగా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఈ మ్యాచ్ కోసం మొత్తం 1500 మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయని.. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హనుమంత వాక నుంచి మారిక వలస మధ్యలో హెవీ వెహికల్స్‌కు అనుమతి లేదన్నారు. క్రికెట్ టికెట్లు అన్ని అమ్ముడైపోయాయని.. టికెట్లు ఉన్న వారు టు వీలర్స్, ఫోర్ వీల్ వెహికల్స్‌కు అనుమతిస్తామని చెప్పారు. ఎటువంటి తిను బండారాలను స్టేడియం లోపలకి అనుమతించమని పేర్కొన్నారు. ఆల్కహాల్ తీసుకున్న వారిని అనుమతించేది లేదని పైగా అలాంటి వారిపై కేసులు కూడా బుక్ చేస్తామని హెచ్చరించారు. నిర్ణీత పార్కింగ్ ప్లేస్‌లో కాకుండా వాహనాలు పెడితే సీజ్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. క్రికెట్ మ్యాచ్ సాయంత్రం 7గంటలకు ప్రారంభమవుతుందని.. రెండు గంటల ముందు ప్రేక్షకులను స్టేడియంలో అనుమతిస్తామని వెల్లడించారు. గురువారం విశాఖ వేదికగా ఇండియా-ఆస్ట్రేలియా మధ్య టీ 20 మ్యాచ్ జరగనుంది. రాత్రి 11 గంటల వరకూ మ్యాచ్ కొనసాగుతుంది.

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. వేపాడ మండలం ప్రకృతి వ్యవసాయానికి ఎంతో అనువుగా ఉంది. మండలంలోని సుమారు 13 గ్రామాల్లో పూర్తిగా ప్రకృతి వ్యవసాయం జరుగుతోంది. సేంద్రీయ పద్దతిలో పండించిన కూరగాయలు, ఆకు కూరలను మండల కేంద్రంలో ప్రతీ సోమవారం ప్రత్యేక కేంద్రం ద్వారా విక్రయిస్తున్నారు. ఈ శిబిరంలో ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పండించిన ఆరు రకాల కూరగాయలు, ఆకు కూరలు, ములగ కాడలు, అరటిగెలలు, పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు, చిరుధాన్య ఉత్పత్తులను విక్రయానికి ఉంచారు. ఈ మండలంలో సుమారు 20 సెంట్లలో 365 రోజులూ ఆదాయం వచ్చే విధంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయ నమూనాను కలెక్టర్ తిలకించి, ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. నిరంతరం ఆదాయం వచ్చే ఎ గ్రేడ్ మోడల్ విధానంలో ఎకరానికి ఏడాదికి సుమారు రూ.2లక్షలు వరకు ఆదాయం సంపాదించవచ్చునని వ్యవసాయ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిసిసిబి ఛైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, వ్యవసాయ శాఖాధికారి విటి రామారావు, ఉద్యాన శాఖాధికారి జమదగ్ని, ఏపిసిఎన్ఎఫ్ జిల్లా మేనేజర్ ఆనందరావు, ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, జెడ్‌పిటిసి ఎస్.అప్పలనాయుడు, ఎంపిడిఓ ఎస్‌కెఎన్ పట్నాయక్, తాశిల్దార్ ప్రసన్నకుమార్, సిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దక్షిణం'లో ఎటు చూసినా జనం.. జనం..



(మొదటి పేజీ తరువాయి)

థియేటర్ దగ్గర లో వైఎస్సార్ అర్బన్ క్లినిక్ లో పర్యవేక్షణ అనంతరం రైతు బజార్ మీదుగా దుర్గాలమ్మ గుడి వయా చిత్రాలయ, జగదాంబ జంక్షన్, పూర్ణామార్కెట్ మీదుగా టౌన్ కొత్తరోడ్డుకు చేరుకుంది. అప్పటికే వేల సంఖ్యలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీ లు సామాజిక వర్గానికి చెందిన ప్రజలు, వైఎస్సార్‌సీపీ అభిమానులతో ఆ బహిరంగ సభ ప్రాంగణమంతా నిండిపోయింది. ఆ ప్రాంతమంతా వైఎస్సార్‌సీపీ జెండాలతో కళకళలాడింది. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సామాజిక సాధికార యాత్రలో పలువురు ప్రముఖులు భాగస్వాములయ్యారు. ముందుగా ఎమ్మెల్యే వాసుపల్లి ప్రసంగించారు. జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు వెనుకబడిన వర్గాలకు చేసిన మేలును పాలకులు వివరిస్తుంటే చప్పట్లతో స్వాగతించారు. జై జగన్.. జైజై జగన్ అంటూ నినదించారు. స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ, బడుగుల జీవితాలను సాధికార వసంతాలతో నింపి, భవిష్యత్తుకు వారధి వేసిన నవ నిర్మాణ ధీరోదాత్తుడు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అంటూ కొనియాడారు. మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ, ప్రజాచైతన్యంతో విశాఖ దక్షిణ నియోజకవర్గంలో సామాజిక రాజసం ప్రతిబింబించిందన్నారు. ముందుగా పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానిక, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి అంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, గుడివాడ అమర్నాథ్, ఎంపి మోపిదేవి వెంకటరమణ, స్టేట్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఖాధర్ ఖాన్, మూడు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అవంతి, విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీలు సిహెచ్ వంశీకృష్ణ యాదవ్, వరుదు కళ్యాణి, నార్త్ సమన్వయ కర్త కేకే రాజు, సౌత్ పరిశీలకులు వీసం రామకృష్ణ, డిప్యూటీ మేయర్లు కట్టమూరి సతీష్, జియాని శ్రీధర్, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర, నగర వైసిపి అధ్యక్షుడు కోలా గురువులు, క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ జాన్ వెస్లీ, రెల్లి కార్పొరేషన్ ఛైర్మన్ మధుసూదన్‌రావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, ట్రస్టుబోర్డు సభ్యులు వెంకటరత్నం, మాజీ ఎమ్మెల్యేలు రెహ్మాన్, సీతంరాజు సుధాకర్, ద్రోణంరాజు శ్రీవాత్సవ, మారుతీ ప్రసాద్, కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇన్‌చార్జులు, వార్డ్ ప్రెసిడెంట్స్, స్టేట్ డైరెక్టర్లు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ కమిటీల నాయకులు, పార్టీ శ్రేణులు, వేలసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## 'కొల్లి' ఆధ్వర్యంలో 'బస్సు యాత్ర'కు తరలిన జనం



వన్‌టౌన్, నవంబర్ 22, మేజర్‌న్యూస్: శ్రీకనక మహ లక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ మం డల పార్టీ అధ్యక్షులు కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా బుధవారం విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధి టౌన్ కొత్తరోడ్డులో నిర్వహించిన బహిరంగ సభకు పెద్ద ఎత్తున మహిళలు 39వ వార్డు, లక్ష్మీటాకీస్ జంక్షన్ నుంచి సభాస్థలికి ర్యాలీ వెళ్లారు. జై జగన్.. జై జై జగన్ అంటూ నినదించారు. ముందుగా లక్ష్మీటాకీస్ జంక్షన్‌లో వున్న స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి కొల్లి సింహాచలం చేతులమీదుగా పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కాగా.. మరికొంత మంది యువత కొల్లి సింహచలం ఆధ్వర్యంలో డైమండ్ పార్కు నుంచి సభా వేదిక వరకూ జరిగిన బస్సు యాత్ర సందర్భంగా భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సమస్యలకు తక్షణ పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. బూతు లెవల్ అధికారులు అందుబాటులో ఉండి ఫారం 6,7,8 లు వారి వద్ద ఉంటాయని వాటి ద్వారా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు జనవరి 1, 2024 నాటికి 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులవుతారని తెలిపారు. వచ్చే ఏడాది జనవరి ఐదు నాటికి ఓటర్ల తుది జాబితా ప్రచురణ ముగుస్తుందని స్పష్టం చేశారు వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల నమోదు ప్రక్రియ సజావుగా సాగుతుందని తమ అభిప్రాయాలను తెలియజేశారు.

## ఏఎల్ పురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం




**గొలుగొండ, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** బుధవారం గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురంలో సర్పంచ్, జిల్లా వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత అధ్యక్షతన ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాలన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్‌కే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయ, ఎంపిడిఒ దేవిడ్‌రాజు, మాజీ సర్పంచ్ లగుడు మురళీ, ఎంపిటిసి చింతల బుల్లిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రఘు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25 నుండి డిసెంబర్ 5 వరకు ఇంటింటికీ బి.ఎల్.ఓ లు

### - వారం రోజుల్లో 9898 అభ్యంతరాలు అందాయి - రాజకీయ పక్షాల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, నవంబరు 22, మేజర్‌న్యూస్:** ఓటర్ల జాబితా సవరణ కోసం ఈ నెల 25 నుండి డిసెంబర్ 5 వరకుబి.ఎల్.ఓ లు ఇంటింటికీ వెళ్లి మరోసారి తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధికారులకు సూచించారు. రాజకీయ పక్షాల విజ్ఞప్తి మేరకు మరణించిన వారి ఓట్లను తొలగించడానికి , పొరపాటున తొలగించిన వారిని చేర్పించడానికి బి.ఎల్.ఓ లు ఇంటింటికీ వెళ్ళాలని తెలిపారు. బుధవారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలెక్టర్ సమ్మరీ రివిజన్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 2,3 తేదీలలో బూత్ స్థాయి లో స్పెషల్ కాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు బి.ఎల్.ఓ లు బూత్ వద్ద ఉంటారని, బి.ఎల్.ఎ లు వెళ్లి జాబితాలను సారి చూసుకోవాలని తెలిపారు. ఈ నెల 15 నుండి 21 వరకు వారం రోజుల్లో ఫారం 6 లు చేర్పుల కోసం 3158 , ఫారం 7 తొలగింపుల కోసం లు 2861 , ఫారం 8 లు కరెక్షన్ కోసం 3879 మొత్తం 9898 దరఖాస్తులు అందాయని తెలిపారు. జంక్ క్యారెక్ట ర్ లు 4047 ఉండేవని, వాటిని 778 కు తగ్గాయని తెలిపారు. 18, 19 ఏళ్ల వయసుగల ఓటర్ల తక్కువ సంఖ్యలో ఉన్నందున 17 ఏళ్ళు నిండిన వారందరినీ ఓటర్లు గా చేర్పించేందుకు అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్ తో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడడం జరిగిందని తెలికిపారు. వారి నుండి స్పందన బాగుందని , ఈ నెలాఖరు వరకు గడువు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ .పి రేషియో , జెండర్ రేషియో ల పై కూడా దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. ఓటర్ల కు 1 లక్ష 3 వేల ఎపిక్ కార్డులను జేనేరేట్ చేయడం జరిగిందని, ఇప్పటికే 25 వేల వరకు డిస్పాచ్ చేసామని తెలిపారు. ఈ సమావేశమ లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ అనిత, ఈ.ఆర్.ఓ లు వెంకటేశ్వర రావు, దొర, సుధారాణి, నూకరాజు వై.సి.పి నుండి రొంగలి పోతన్న, టి.డి.పి కి చెందిన కిమిడి నాగార్జున, ఆప్ పార్టీ నుండి దయానిధి, బి.జే.పి నుండి రాజేష్ వర్మ, బి.ఎస్.పి నుండి సోములు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే



**కొత్తవలస, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంగులివిందాడ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలని కార్యక్రమాన్ని మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ నెరవేర్చిన ఏ కేకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు అన్ని పథకాలన్నీ మళ్ళీ ప్రజలకు అందాలంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రావాలని అందుకే ఆంధ్రప్రదేశ్ మళ్లీ జగన్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు అనంతరం 16,21,81,699( సుమారు 16కోట్ల 21లక్షల 81వేల 699 రూపాయల) విలువగల లబ్ధిదారుల పథకాల పట్టిక బోర్డును ఆవిష్కరించి. జగన్ మళ్లీ ఆంధ్రప్రదేశ్ కి ఎందుకు అవసరమో వాలంటీర్స్, మరియు గ్రామస్థులకు వివరించరు పార్టీ ముఖ్య నాయకులు నాయకులు గ్రామంలో ఏర్పాటుచేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఓబ్బిన నాయుడు గారు, ఎంపీపీ నేలం శెట్టి గోపమ్మ గారు,%గ్గుజ% నెక్కల శ్రీదేవి గారు, %ృాజూ% అధ్యక్షులు గోరపల్లి శివ గారు, స్థానిక సర్పంచులు గనిసెట్టి ఈశ్వరరావు,ఇందిరాప్రియధర్శిని గారు , %వీుజ% గంగ్రెడ్డి పావని గారు, పార్టీ సీనియర్ నాయకులు గవర గణేష్, ఉప సర్పంచ్ మరిడమ్మ, గంగ్రెడ్డి రమణ,భీష్మ గారు, %ూచీ% పాత్రుడు గారు, %వఞ% సర్పంచ్ చిన్నయ్య గారు, నాగేశ్వరరావు, కొండలరావు, పైడిరాజు, జామి అప్పారావు, రామారావు. నావన్న, గవర శ్రీరాములు, మరియు కార్యకర్తలు, గ్రామ పెద్దలు, వాలంటీర్స్, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు.. కొనసాగుతున్న నిత్యాన్నదానం (బిక్ష )



**కొత్తవలస, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మరిడిమాంబ ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్తులకు భారీనిత్య అన్న దానం ఏర్పాటు చేశారు. విశాఖ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం లో ఉన్న మణికంఠ సేవ పీఠం గురు స్వామి కంచిపాటి వేణు ఆధ్వర్యంలో మండల పరిసర ప్రాంతాలలో అయ్యప్ప మాల ధారణ వేసిన భక్తులకు 40 దినముల పాటు నిత్యఅన్న సమారాధన(బిక్ష )ఏర్పాటు చేసినట్లు వేణు స్వామి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది నుంచి ప్రారంభమైన అన్న సమారాధనకు మండల పరిధిలో ఉన్న అయ్యప్ప భక్తులు 40 రోజులు పాటు ఇక్కడ భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు ఈ యొక్క అన్న సమారాధన మణికంఠ సేవ పీఠం కొత్తవలస ప్రాంతానికి చెందిన కొంతమంది ఆర్థిక సహాయంతో ఈ అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.బుధవారం నాడు తెలుగుదేశం పార్టీ మండలపార్ట్ అధ్యక్షులు గోరపల్లి %తుఎబ% దగ్గర ఉంది అయ్యప్ప స్వాములకు భోజనాలు వడ్డించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ .40 దినముల పాటు అవసరమయ్యే బియ్యాన్ని అందజేస్తానని తెలియజేశారు ప్రతిరోజు జరుగుతున్న అన్న సమారాధనలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకోవాలని మండల పరిధిలో ఉన్న అయ్యప్ప భక్తులకు ఆయన తెలియజేశారు.

## జామిలో పంటకోత ప్రయోగాలు



**జామి /విజయనగరం బ్యూరో, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆధ్వర్యంలో జామి మండలం జాగారం గ్రామంలో వరి పొలాల్లో బుధవారం పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ప్లాటులో సుమారు 18.680 కిలోల ఉత్పత్తిని నిర్ధారించారు. దీని ప్రకారం ఎకరాకు సగటున సుమారుగా 2,988 కిలోల ఉత్పత్తి నమోదయ్యింది. ఒక్కో బస్తా 75 కిలోల చొప్పన ఎకరాకు సుమారు 39.85 బస్తాల సగటు దిగుబడిగా లెక్కగట్టారు. ఈ ప్రయోగాల్లో జిల్లా వ్యవసాయ అధికారి విటి రామారావు, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, ముఖ్య ప్రణాళికా శాఖ, వ్యవసాయ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 సం.ల కఠిన కారాగారం, రూ.2,500/- జరిమానా

### -విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక



**విజయనగరం క్రైమ్, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా దిశ మహిళా పోలీసు స్టేషను లో 2020 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడైన భోగాపురం మండలం పోలిపల్లి గ్రామానికి చెందిన పోలిపల్లి దుర్గారావు కు 20 సం.ల కఠిన కారాగార శిక్ష, రూ.2500/-లు జరిమానా విధిస్తూ ప్రత్యేక పోక్సో న్యాయస్థానం శిక్ష విధిస్తూ నవంబరు 22న తీర్పు వెల్లడించిందని జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. నిందితుడు పోలిపల్లి దుర్గారావు తన ఇంటి ప్రక్కన ఉంటున్న 4 సం.ల మైనరు బాలికను2020 నవంబర్ 25 న ఆటలాడిస్తానని ఇంటికి తీసుకొని వెళ్ళి, లైంగిక నేరంకు పాల్పడినట్లుగా బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో దిశ మహిళ పోలీసు స్టేషనులో 2020 నవంబర్ 26న పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, అప్పటి దిశ మహిళా పిఎస్ డిఎస్పీ టి. త్రినాధ్ దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసును ప్రాధాన్యత కేసుల జాబితాలో చేర్చి, ప్రాసిక్యూషను త్వరతిగతిన పూర్తి చేసి నిందితుడికి శిక్షపడే విధంగా చర్యలు చేపట్టామన్నారు. నిందితుడు పోలిపల్లి దుర్గారావు మైనరు బాలికపై అత్యాచారంకు పాల్పడినట్లుగా నేరం రుజువు కావడంతో స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె. నాగమణి నిందితుడికి సెక్షన్ 376 (ఎబి) ఐపిసి కేసులో 20సం.లు కఠిన కారాగార శిక్ష, అదే విధంగా పోక్సో యాక్టు కేసులో మరో 20 సం.లు కఠిన కారాగార శిక్ష, రూ. 2500/-ల జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపన అయ్యే విధంగా పోలీసువారి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మావూరి శంకరరావు వాదనలు వినిపించగా, దిశ మహిళా పోలీసు స్టేషను ప్రస్తుత డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టరు బి.నాగేశ్వరరావు పర్యవేక్షణలో కోర్టు హెడ్ కానిస్టేబులు బి. దివ్యజ్యోతి సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పర్చారన్నారు. నిందితుడు శిక్షలను ఏక కాలంలో అనుభవించాలని, బాధితురాలికి నష్ట పరిహారంగా రూ. 5 లక్షలు అందజేయాలని తీర్పులో వెల్లడించారన్నారు. పోక్సో కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్ష పడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ ఎం. దీపిక అభినందించారు

## ఆస్కా నేషనల్ సెక్రటరీగా బాలభాను



**ఆనందపురం, నవంబర్ 22, మేజర్ న్యూస్:** మండలంలోని సోంట్యాం గ్రామానికి చెందిన కట్టమురి బాలభాను ఆస్కా లో నేషనల్ సెక్రటరీగాని యమి తుల య్యారు బాలభాను 5వ డాన్ బ్లాక్ బెల్ట్ సీనియర్ మాస్టర్గా మార్షల్ ఆర్ట్స్ లో సోంట్యాం గ్రామంలో ఇండోర్ ఇన్సిట్యూట్ ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నారు ఈ మేర కు ఆస్కాలో నేషనల్ సెక్రటరీగా కమిటీలో నియమితులైనట్లు పేర్కొన్నారు.ఈ మేర కు మార్షల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు సుమన్ అభినందించారన్నారు. తమపై నమ్మ కంతో సెక్రటరీగా నియమించినందుకు గ్రామీణ ప్రాంతాల్లో మార్షల్ ఆర్ట్స్ నలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి నైపుణ్యం పెంపొందించడానికి తమ కృషి చేస్తానన్నారు.

17వ సూర్య
అనకాపల్లి-అల్లూరి

## ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే



**నాతవరం నవంబర్ 22, మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ బాగుండాలంటే ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ నే రావాలని అంటూ ప్రచార కార్యక్రమాన్ని చమ్మచింత పంచాయితీలో వైస్ ఎంపీపీ మైనం శ్రీ నాగ గోపి ఆధ్వర్యంలో.. నాతవరం మండలం చమ్మచందు పంచాయితీలో పార్టీ అధినాయకుల పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే రావాలంటూ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై చమ్మ చింత లో ప్రచార కార్యక్రమం వైస్ ఎంపీపీ శ్రీనాగ గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి తో పాటు వైసిపి నాయకులు చమ్మచింత సచివాలయ పరిధి లో సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ అమర్చిన డిసిప్లె బోర్డు లను ఆవిష్కరించి, అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు లాగుడు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగ గోపి కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మంచిని, నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రతి పౌరుడికి ప్రత్యక్షంగా పరోక్షంగా చేకూర్చిన మేలును వివరిస్తూ , అందుకే రాష్ట్రానికి జగనన్నే మరోసారి అవసరం అని , మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారన్నారు. ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాలన్న దృఢ సంకల్పంతో జగనన్న రాష్ట్రంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించి గ్రామాల్లో సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారని చెప్పారు.. ప్రజల సంక్షేమాన్ని కోరుతూ.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ని గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో దివంగత నేత మైనం సూర్యనారాయణ నీ తలుచుకుని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ వెలగాడు కొండబాబు, ఉప సర్పంచ్ అప్పన దివాణం, బండారు నాయుడు, శెట్టి నూకరాజు, పైల పోతురాజు, గొర్లే వరహాలు బాబు,రజాక్ ,మాజీ ఉప సర్పంచ్ అప్పన సత్యనారాయణ, అంబటి నూకరాజు,వివిధ గ్రామల సర్పంచ్ లు, ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారదులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్

అనకాపల్లి రూరల్, నవంబర్ 22, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలో గల మామిడిపాలెం గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద హాజరైయ్యారు. ముందుగా మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించి ఆ గ్రామంలో జరిగినటువంటి సంక్షేమ పథకాల ద్వారా ఏ పథకానికి ఎంత ఖర్చు పెట్టారని వివరాలను బోర్డుపై పొందుపరిచి, గ్రామ ప్రజలతో జగనే మళ్లీ ఎందుకు ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి అవ్వాలని వివరాలను ప్రతి ఒక్కరికి తెలియజేసారు. సాయంత్రం ఐదు గంటలకు గ్రామంలోని మెయిన్ రోడ్డు దగ్గర వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరించారు. అలాగే మాజీ మంత్రివర్యులు గుడివాడ గురునాథరావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు సేనాపతి హరికృష్ణ, ఎంపీటీసీ బంధం అప్పలనాయుడు, ఎంపీడీవో, ఈవోపీఆర్డి, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గ్రామ కార్యదర్శి లక్ష్మీ, గృహసారథులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అనకాపల్లిలో స్వర్గీయ గుడివాడ గురునాధరావు వర్ధంతి కార్యక్రమం



అనకాపల్లి, మేజర్ న్యూస్:స్థానిక రింగ్ రోడ్డు లోని వైస్సార్సీపీ కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, స్వర్గీయ గుడివాడ గురునాధరావు 22 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత స్వర్గీయ గురునాధరావు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వైసీపీ అనకాపల్లి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు చే పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, అనకాపల్లి జిల్లా ఆసుపత్రి డైరెక్టర్ జి.రామమూర్తి, వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, నూకాంబిక అమ్మవారి దేవస్థాన చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, పట్టణంలోని దేవాలయాల ఛైర్మన్ లు కె.ఎం నాయుడు, నుదురుపాటి తాతాజీ, సకలా గోవింద్, జిల్లా ఆసుపత్రి డైరెక్టర్ మునూరి శ్రీను, నూకాంబిక అమ్మవారి ధర్మకర్తల మండలి డైరెక్టర్లు బుద్ధ రాజు, కొండూరి రవీంద్ర, మల్లవరపు ఈశ్వరరాజు, రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీ నరసింహారావు , 84 వ వార్డు ఇంచార్జి కోరుకొండ రాఘవ , ఉగ్గిన అప్పారావు, గుండా రమేష్ గుప్తా, జోగిరాజు, కోన ఉమ, పలకా వాసు, మాదురి నాయుడు, కళ్యాణ్, అల్లు త్రినాద్, మహాలక్ష్మి నాయుడు,దొంక సత్య, పిట్టా అప్పలరాజు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పూడిమడకలో రోడ్డు ప్రక్కన చెట్టులను శుభ్రం చేసిన యువకులు



**అచ్యుతాపురం, నవంబర్ 22, మేజర్న్యూస్:** పూడిమడక బాపనమ్మ అమ్మవారి రోడ్డు పరిధిలో ముళ్ళ చెట్లు రోడ్డు మీదకు వచ్చి ప్రజలందరూ ఇబ్బంది పడుతున్న తరుణంలోఅనేక సార్లు గ్రామ పంచాయతీకి ఈ యొక్క సమస్యను ఎన్ని సార్లు తెలియపరిచినా సమస్యకు పరిష్కారం లేనందున పూడిమడక తెలుగుదేశం పార్టీకి చెందిన అయ్యప్ప స్వాములు వాళ్ళ సొంత డబ్బులు పెట్టి ఆ యొక్క సమస్యను వారే పరిష్కరించుకోవడం జరిగిందిగ్రామ సర్పంచులు గాని గ్రామ నాయకులు అధికారంలోకి రాగానే ఇలా అభివృద్ధి పరుస్తాం అలా అభివృద్ధి పరుస్తాం ఉద్యోగాలు ఇప్పిస్తాం రకరకాల వాగ్దానాలు చేసి మాట్లాడి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని గెలిచాక ప్రజా సమస్యలు పట్టించుకోకుండా గ్రామ సమస్యలను పట్టించుకోకుండా ఉండటం అది ప్రజలను మోసం చేయటమే అవుతుందిఈ కార్యక్రమంలో ఆర్థిక సహాయం అందించారు మరియు శ్రమదానం చేసిన వారుఎరిపల్లి దేవుడు ఎరిపల్లి కొదండరావు,మేరుగు రాజారావు , మేరుగు సత్తిబాబు ఎరిపల్లి మహేష్, ఎరిపల్లి ముత్యాలు, ఎరిపల్లి కొర్లయ్య, చోడిపల్లి బండియ్య, ఎరిపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## కొండకర్ల లో ఏపికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం



**అచ్యుతాపురం, నవంబర్ 22, మేజర్న్యూస్:**..ఏపీకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా కొండకర్ల గ్రామ సచివాలయం లో, అచ్యుతాపురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు పార్టీ జెండాని ఎగురవేశారు అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో దేశంశెట్టి శంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వాలకు ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న తేడాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికలలో తిరిగి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకునే విధంగా మీరందరూ సహకరించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం మండల ఎంపీపీ కోన సంధ్య బుజ్జి గారు, జెడ్పీటీసీ లాలం రాంబాబు , కో ఆప్షన్ జెడ్పీటీసీ నరమాల కుమార్ ,పి ఎ సి ఎస్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, ఎమ్ పి టి సి కట్టుమూరి వెంకటలక్ష్మి, శ్రీ నువాసరావు, పాపారావు , వై యస్ ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు , అధికారులు పాల్గొన్నారు...

# వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

### కనీస సమాచారం ఇవ్వటం లేదంటూ ప్రజా ప్రతినిధుల ఆవేదన

కొయ్యూరు నవంబర్ 22 మేజర్ న్యూస్: మండల, పంచాయతీ స్థాయిలలో జరిగే ఏ అభివృద్ధి పనులకు తమకు కనీస సమాచారం ఇవ్వడం లేదంటూ మండల స్థాయి అధికారులు తీరుపై ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తూ ఆవేదన చెందారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఎంపీపీ బడుగు రమేష్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సర్పంచులు ఎంపీటీసీలు మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను అధికారుల ముందు ఉంచారు. గ్రామస్థాయిలో జరిగే ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమాలలోనూ తమ ప్రమేయం లేకుండా అధికారులే చేసుకుపోతుంటే ప్రజా ప్రతినిధులుగా తామెందుకంటూ ప్రశ్నించారు. తమ పరిధిలో జరిగే పనులకు తమ ప్రమేయం లేకుండా కనీస సమాచారం ఇవ్వకపోతే ప్రజా ప్రతినిధులుగా తామెందుకని ఆవేదన చెందారు. అత్యవసర సమయాల్లో రోగులకు అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రజాప్రతినిధులుగా తాము కోరినప్పటికీ పీహెచ్సీ వైద్య సిబ్బంది కనీసం స్పందించడం లేదని ధ్వజమెత్తారు. అత్యవసర సమయాల్లో సకాలంలో వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందికి లేదా అని ప్రశ్నించారు. కంఠారం పిహెచ్సిలో ఆశా కార్యకర్తలకు నైట్ డ్యూటీలు వేయడంపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనం కూడా లేని సిహెచ్ డబ్ల్యు ఆశ వర్కర్లతో వెట్టిచాకిరి చేయిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎంపీపీ రమేష్ హెచ్చరించారు. దీనిపై వైద్యాధికారి స్పందిస్తూ సిబ్బంది కొరత కారణంగానే ఆశాల అంగీకారంతోనే నైట్ డ్యూటీలు వేస్తున్నామని, దీంతో వారికి కూడా ప్రథమ చికిత్స చేసే విధానం తెలుస్తుందనే ఉద్దేశంతోనే సిబ్బంది లేని సమయాల్లో సహాయకులుగా సర్దుబాటు చేసుకుంటున్నామని వైద్యాధికారి తెలిపారు. అది సమంజసం కాదని ఇకపై అటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని నేతల సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలు చిన్నారులకు ప్రభుత్వం పోషకాహారం అందించే చర్యలు చేపడుతున్న ఆ శాఖ సిబ్బంది పర్యవేక్షణ లోపం కారణంగా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు సమావేశం లో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అంగన్వాడీ ద్వారా నాశిరకం సరుకులు సరఫరా చేస్తున్నారని కుళ్ళిపోయిన కోడిగుడ్లు ఎండిపోయిన ఖర్జూరం పాడైపోయిన చెక్కిలు పాలు వంటివి సరఫరా చేస్తున్నా సంబంధిత అధికారులు



పట్టించుకోవడంలేదని ఇదేంటని తాము ప్రశ్నించినా సిబ్బంది కనీసం స్పందించడం లేదని వైస్ ఎంపీపీ వెంకటరమణ చిట్టెంపాడు సర్పంచ్ నూకాలమ్మ డౌనూరు ఎంపీటీసీ అప్పారావులు ఆ శాఖ సిబ్బందిని నిలదీశారు. అలాగే మండలంలో వివిధ శాఖల పరిధిలో సమస్యలు లోపాలను సరిచేయాలని సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కనీసం మండల స్థాయి అధికారులు పాల్గొనకపోవడంపై ఎంపీపీ రమేష్ జడ్పిటిసి నూకరాజులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామాలలో ప్రజలు అడిగే ప్రశ్నలు సమస్యలకు సంబంధిత శాఖ అధికారులు లేకుంటే తామెలా సమాధానం చెప్తామంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ, ఎమ్మెల్యే కార్యక్రమాలకు కూడా రాకుండా మండల స్థాయి అధికారులు వ్యవహరిస్తున్న తీరు సమంజసం కాదని పేర్కొన్నారు. మొత్తం మీద బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడివాడిగా వేడివేడిగా సాగింది. సమావేశానికి రాని మండల స్థాయి అధికారులపై కలెక్టర్ కు నివేదించాలని ఎంపీపీ రమేష్ ఎంపీడీవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నూకరాజు వైస్ ఎంపీపీలు వెంకటరమణ నూకాలమ్మ చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాజులమ్మ తహసిల్దార్ తిరుమలరావు ఎంపీడీవో సీతయ్య మండలంలోని వివిధ శాఖల అధికారులు కార్యదర్శులు ఎంపీటీసీలు సర్పంచులు తదితర పలువురు పాల్గొన్నారు.

## డిసెంబరు 11 న హిందూ సాంస్కృతిక సమ్మేళనం విజయవంతం చేద్దాం



**అచ్యుతాపురం, నవంబర్ 22, మేజర్న్యూస్:** .ప్రతీ గ్రామంలో హిందూధర్మం లోని కళలను ప్రదర్శించే వారిని అందరినీ మండల కేంద్రంలోని ఒక చోటి చేర్చి వారి వారి కళలను ప్రదర్శించటం ,ఆ కళాకారులను సత్కరించుకోవటం జరుగుతుందని ,మండలంలోని అన్ని గ్రామాల నుండి వచ్చే లా చూడాలని"సమరసతా సేవా ఫౌండేషన్" సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు . రాంబిల్లి లో కమిటీ సభ్యులు మరియు పెద్దలతో సమావేశమైయ్యారు.ఈ సమావేశం లో ఆయన కార్తీక పౌర్ణమి రోజు చంద్రకిరణాల ద్వారా జాలువారే అమృతాన్ని వెన్నెల లో పాలను మరిగించటం ద్వారా సేకరించి అందరికీ పంచాలన్నారు . కొత్తపేట రెల్లికాలనీ లో తిరుమల తిరుపతి సహకారం తో " సమరసతా సేవా ఫౌండేషన్"ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయాన్ని సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు మరియు ఆలయం ఇన్ చార్జి ధర్మాన వరహా గోవింద రెడ్డి సందర్శించారు నిర్మాణ మునులు వేగవంతం చెయ్యాలని డిశంబరు 2 వ తేదీన విగ్రహ ప్రతిష్ట జరుగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి అప్పారావు, మండల కన్వీనర్లు సూరాడ నూకరాజు, చింతకాయల గగన్ కుమార్ ,ధర్మాన వరహా గోవిందరెడ్డి ,పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ గోశాలమ్మ తల్లి ఆలయానికి 10,116 విరాళం అందచేసిన రాయపురెడ్డి కృష్ణ



**వి మాడుగుల, నవంబర్ 22, మేజర్న్యూస్:** కాశిపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ గోసాలమ్మ తల్లి నాలుగో వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఆహ్వానం మేరకు మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ రాయపరెడ్డి కృష్ణ గారి విచ్చేసి ఆలయ కమిటీకి సభ్యులు శ్రీ సేనాపతి సముద్రం కు 10,116 రూపాయలును విరాళంగా అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జాజిమొగ్గల రాము జాజిమొగ్గల అప్పారావు జాజిమొగ్గల మంగ లక్ష్మి జనసేన నాయకులు పడాల చానిక్య గారు తరుణ్ కృష్ణ రావు ప్రసాద్ జాజిమొగ్గల్ చిరంజీవి సేనాపత కృష్ణ బొడ్డి లోకేష్ బొడ్డు రమణబాబు గంగరాజు బొడ్డు వెంకట్రావు బొడ్డి మోహన్ జాజిమొగ్గల్ శ్యామ్ సేనాపతి బాలరాజు నేను లోకేష్ రవణబాబు విరోధి గణేష్ పేలురు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన సీఎం జగన్

దేవరాపల్లి, నవంబర్ 22, మేజర్న్యూస్ : పేదలకు అవసరమైన విద్య, ఆరోగ్యంతో పాటు వారి జీవన ప్రమాణస్థాయి పెంచేలా సంక్షేమ పథకాలు అమలుతో పేదల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు అన్నారు. మండలంలోని పెదనందిపల్లి గ్రామ సచివాలయం వద్ద బుధవారం స్థానిక సర్పంచ్ సోమిరెడ్డి సన్నిబాబు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ తో పాటు జడ్పీటీసీ కర్రి సత్యం ముఖ్యఅతిథిగా విచ్చేసి ముందుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పెదనందిపల్లి గ్రామంలో గ్రామాల అభివృద్ధికి వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం సుమారు 5 కోట్ల 80 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఈఓపిఆర్ డి సంతోష్



నలిని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, జే సి ఎస్ మండల కన్వీనర్ కె.వి రమణ, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గాలి వెంకునాయుడు, ఉగ్రుకల అప్పారావు, ఎంపీటీసీ రొంగలి నారాయణమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 24న ఉచిత సదరం మెడికల్ క్యాంప్.



దుంబ్రిగుడ నవంబర్ 22, మేజర్న్యూస్:- అంగవైకల్యం గల పిల్లలకు ఈనెల 24న అరకులోయ గవర్నమెంట్ హైస్కూల్ ఆవరణలో అల్లూరి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉచిత సదరం మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు స్థానిక మండల ఐ.ఇ.ఆర్.పి ఏ కిరణ్ కుమార్ చెప్పారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దుంబ్రిగుడ ,అరకువేలి ,అనంతగిరి మూడు మండలాలకు సంబంధించిన సిడబ్ల్యుఎస్ఎన్ దివ్యాంగులైన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10 గంటల నుంచి క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాంటి వైకల్యం కలిగిన పిల్లలను సైతం ఈ సదరం మెడికల్ క్యాంపులో హాజరు పరిచి ప్రభుత్వం ద్వారా అందించే సదరం సర్టిఫికెట్లు పొందాలని చెప్పారు. మెడికల్ క్యాంపులో హాజరయ్యే వారు పిల్లల ఆధార కార్డు, తల్లిదండ్రుల ఆధార్ కార్డు, పిల్లల బ్యాంక్ పాస్ పుస్తకం తోపాటు వారి తల్లి బ్యాంక్ పుస్తకం, రేషన్ కార్డు జిరాక్స్ లను తీసుకురావాలన్నారు. మరిన్ని సమాచారం కోసం 6302226893, 9491608280 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఐదు ఆలయాల్లో హుండీలు చోరీ



దేవరాపల్లి, నవంబర్ 22, మేజర్న్యూస్ : మండలంలోని నాగయ్యపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఐదు ఆలయాల్లోని హుండీలు మంగళవారం రాత్రి చోరీకి గురయ్యాయి. పగలు గ్రామాల్లో తిరిగి పరిశీలించడం, రాత్రులు గ్రామ దేవత హుండీల్లో డబ్బులు దొంగలించకపోవడం జరుగుతుంది. గ్రామం మధ్యలో ఉన్న రామాలయంలో హుండీ చోరీకి గురైంది. వేచలపు వారి కాలనీ వద్ద ఉన్న బంగారమ్మ గుడి, హనుమాన్ గుడిలో హుండీ, కొత్త నాగయ్యపేట గ్రామం ఆనుకుని ఉన్న గండి మారమ్మ ఆలయంలో హుండీతో పట్టుకుపోయారు. సీతంపేట సమీపంలో ఉన్న మరిడిమాంబ ఆలయంలో హుండీ అపహరణకు గురయ్యాయి. హుండీల్లో ని నగదును తీసుకొని హుండీ లను పంట పొలాల్లో వదిలేశారు. గత నెల మూడు మారేపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలోని హుండీ చోరీకి గురైంది. అలాగే ఈ నెల 9న దేవరాపల్లి మరిడిమాంబ, చేనులపాలెం పరదేశమ్మ గుడిలోని హుండీ చోరీకి గురయ్యాయి. ఈ విషయమై ఎస్ఐ నాగేంద్ర ప్రస్తావించగా ఆలయాల్లో దొంగతనాలపై ఫిర్యాదు అందలేదన్నారు.

## ఘనంగా భోగలింగేశ్వరస్వామి ఆలయంలో కైలాస గౌరీ నోము వ్రతం



అనకాపల్లి, మేజర్ న్యూస్: అనకాపల్లి శ్రీ సర్వకామదాంబ సమేత భోగలింగేశ్వరస్వామి ఆలయంలో దశమి కార్తీక మాసం మహ పర్వదినం పురస్కరించుకొని బుధవారం కైలాస గౌరి నోము వ్రతము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల పెదబాబు దంపతులు పసుపు కుంకుమల నోము నిర్వహించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే కొణతాల రాజు సంతోష్దంపతులు కూడా ఈ కైలాస గౌరీ నోము జరిపారు. ఈ పర్వదినాన దేవాలయం మహిళా భక్తులతో కిటకిటలాడింది. పసుపు కుంకుమలు పుచ్చుకోవటానికి మహిళల పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. ఈ నోము నిర్వహించుకున్న వారితో పాటు పసుపు కుంకుమ అందుకున్న మహిళలకు వారి ఇంట ధన ధాన్యాలు సౌభాగ్యాలు వర్ధిల్లుతాయని ఒక నమ్మకం. అందుకే ఈ పసుపు నోములు వ్రతానికి అధికసంఖ్యలో భక్తులు మహిళలు హాజరయ్యారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టినందుకు బోగలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ఆళ్ల నాగేశ్వరరావు ను పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రముఖులు తో పాటు భక్తులందరికీ పాలక సభ్యులు సాధరంగా స్వాగతం పలికి దేవాలయంలో పూజలు నిర్వహింప చేశారు. ప్రముఖులు అందరికీ దేవస్థాన ఛైర్మన్ ఆళ్ళ నాగేశ్వరరావు తో పాటు కమిటీ సభ్యులు కండువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది

## అక్రమంగా నిల్వ ఉంచిన కలప స్వాధీనం




కొయ్యూరు నవంబర్ 22 మేజర్ న్యూస్: అక్రమ రవాణాకు సిద్ధంగా ఉంచిన సుమారు 50 వేల రూపాయలు విలువ చేసే కలపను స్వాధీన పరుచుకున్నట్లు అటవీ సెక్షన్ అధికారి సింహాద్రి తెలిపారు. మండలంలోని చింతవానిపాలెం గ్రామ శివారులలో ఉన్న వాటర్ ఫాల్స్ సమీప అటవీ ప్రాంతంలో అక్రమంగా నిల్వ చేసి, రవాణాకు సిద్ధంగా ఉంచిన అటవీ కలపను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. తమకు అందిన ముందస్తు సమాచారంతో బుధవారం ఉదయం తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా లభించిన తొమ్మిది గన్నర ముక్కలను స్వాధీనం చేసుకుని కాకరపాడు అటవీ శాఖ కార్యాలయానికి తరలించామన్నారు. పట్టుబడిన కలప విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేర కలప అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ దాడులలో కాకరపాడు మంప ఫారెస్టు గార్డులు రాజ్ కుమార్, రాకేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

### బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ,

# ఓటర్ల లిస్ట్ పై టిడిపి సమావేశం

అచ్చుతాపురం నవంబర్ 22 మేజర్ న్యూస్..ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్చుతాపురం మండలం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ మరియు ఓటర్ల లిస్టు కార్యక్రమంపై నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఓటర్ లిస్టులపై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని, ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుందని, దీనికోసం ప్రతి బూత్ ఏజెంట్ పార్టీ కోసం సమయం ఇచ్చి పనిచేయాలని కోరారు, ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి, చంద్రబాబు నాయుడు గారు మినీ మహానాడులో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిలు రాజాన రమేష్ కుమార్ , ధూళి రంగనాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు కులుకులూరు విజయబాబు, మండల అధ్యక్షులు జనపరెడ్డి నరసింగరావు, వసంతవాడ దినబాబు దొడ్డి శ్రీనివాసరావు , గొర్లి నానాజీ , సీనియర్ నాయకులు మేరుగు బాపు నాయుడు, నియోజకవర్గ తెలుగు అధ్యక్షులు పెంటకోట విజయ్ క్లస్టర్ ఇంచార్జిలు ఆదారి ఆదిమూర్తి, బొద్దపు రమణ, చోడపల్లి సత్యనారాయణ, చెల్లయ్య నాయుడు, రాజాన నానాజీ, మామిడి శివ అప్పారావు, ఎంద్రా అప్పలనాయుడు, కొర్రపాటి రాజశేఖర్, మొల్లేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ లో బలమైన శక్తిగా సమాజ్ వాదీ పార్టీ

- రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు



సీతమ్మ పేట ( విశాఖ ఉత్తర): సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ 84 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు సమాజ్ వాది పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నసమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు తెలిపారు. రామ్ మనోహర్ లోహియా సిద్దాంతాలు, స్ఫూర్తితో దేశంలో ఏర్పాటు అయిన తొలి పార్టీ ఇదే అన్నారు. ఉత్తర ప్రదేశ్ 82 పార్లమెంట్ స్థానాలు వున్న పెద్ద రాష్ట్రం అన్నారు. తానురాష్ట్ర అధ్యక్షుడు గా రెండు నెలలు గా వ్యవహరిస్తున్నానన్నారు. రాష్ట్రంలోఅన్ని అసెంబ్లీ స్థానాల్లో పార్టీ నిర్మాణం చేస్తాము అన్నారు.యువత రాజకీయాల్లోకి రావాలి అని పిలుపు ఇచ్చారు. ఏ పి లో, ఉత్తరాంధ్ర జిల్లాల్లో బలమైన శక్తిగా ఎదుగుతాము అన్నారు. ఉత్తరాంధ్ర ఇంఛార్జిగ జాలాది విజయ వ్యవహరిస్తారు అని ప్రకటించారు. డాక్టర్ జాలాది విజయ అధ్యక్షతన, ఈ వేడుకలు జరిగాయి. ఆమె మాట్లాడుతూ, 1992 లో ములాయం సింగ్ యాదవ్ ఆంధ్రలో పోటీ చేశారు అని గుర్తు చేశారు. బడుగు బలహీనర్గాలు అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న పార్టీ సమాజ్ వాదీ పార్టీ అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ఈ పార్టీ బలోపేతం అయ్యేలా కృషి చేస్తాను అన్నారు. తాను గతంలో ప్రజా రాజ్యం పార్టీ లో పలు హోదాల్లో పని చేశాను అని గుర్తు చేశారు. రాజకీయాల్లో మహిళా నాయకత్వం పెరగాలి అని పేర్కొన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. పార్టీలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. విశాఖపట్నం శ్రీనగర్ పబ్లిక్ లైబ్రరి లో ఈ వేడుకలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా ములాయం సింగ్ యాదవ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి పార్టీ శ్రేణులు నివాళులు అర్పించారు. అనంతరం కులగనన, మహిళా బిల్లు రిజర్వేషన్ల సబ్ కోట గురించి వివిధ రాజకీయ పార్టీలు, వివిధ కులాలు, వివిధ సంఘాలు, ఉద్యోగస్తులు, చర్చించారు. విశ్వ భారత్ మీడియా చైర్మన్ బలివాడ రమేష్, మాట్లాడుతూ, ఏ పార్టీ అయినా ఏ రాష్ట్రంలో అయినా పోటీ చేయొచ్చు అన్నారు.ములాయం సింగ్ యాదవ్ వారసుడు పార్టీ చక్కగా నడుపుతున్నారు. దేశంలోఓటుకి నోటు సంస్కృతి పోవాలి అని పిలుపు ఇచ్చారు. పార్టీఏలూరు ఇంఛార్జిరాజా శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ పార్టీ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుంది అన్నారు.సామాజిక విశ్లేషకుడు సన్ మూర్తి మాట్లాడుతూ, ఏపిలో కొత్త పార్టీలను ప్రజలు ఆదరించే అవకాశాలున్నాయి అన్నారు. రాష్ట్రంలో జాలాది విజయ నాయకత్వంలో పార్టీ మనుగడ సాధిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో లోకేష్, వర్మ, నారాయణ రావు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 12న అనంత పద్మనాభస్వామి కొండమెట్ల కోటి దీపోత్సవం



**పద్మనాభం, నవంబర్,22, మేజర్న్యూస్:** పద్మనాభం పుణ్య క్షేత్రంలో అత్యంత ఎత్తైన కొండపై కొలువు దీరిన శ్రీ అనంత పద్మనాభస్వామి కొండ మెట్ల కోటిదీపోత్సవం డిసెంబరు 12 వ తేదీన జరగనున్నట్లు ఆలయ ఇ.ఓ.నానాజీబాబు చెప్పారు. బుధవారం ఈ దీపోత్సవంకి సంబందించి అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులతో కుంతీమాధవస్వామి ఆలయం సామాజిక భవనంలో ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ దీపోత్సవానికి నాయకులు,భక్తులు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. అధికారులు, భక్తకులు ఇచ్చిన సలహాలు , సూచినలు తప్పకుండా పాటిస్తారని ఆయన తెలిపారు. ఎంపీపీ కె.రాంబాబు మాట్లాడుతూ అధికారులు, పోలీసులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ఈ దీపోత్సవంపై దృష్టి పెట్టారని ఆయన అన్నారు. ఇదే దీపోత్సవంపైన ఈ నెల 29 న మళ్లీ ముఖ్యమైన జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఇ.ఓ. తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు కె. లక్ష్మణరావు , నాయకులు పద్మనాభం, నగేషకుమార్, ఎర్రినాయుడు, పైడిరాజు, సన్నిబాబు, సన్యాసిరావు, అగ్నిమాపక, ఆరోగ్య, పోలీసు, విద్యుత్, ఆర్.టి.సీ. తదితర శాఖల అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపంకి కె ఎన్ అర్ లక్షా యాభై వేలు విరాళం



**గాజువాక, నవంబర్,22, మేజర్న్యూస్:** శ్రీకృష్ణదేవరాయ కళ్యాణమండపం ప్రారంభోత్సవానికి బిజెపి కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింహారావు 1,50,000 రూపాయలను విరాళం అందించారు.గాజువాక పాతకర్నవానిపాలెం బీజేపి కన్వీనర్, శ్రీ కృష్ణ దేవరాయ కళ్యాణమండపం ఉపాధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు నివాసంలో మండపం హడ్వాక్ కమిటీ చైర్మన్ గుడివాడ అమ్మన్నకి కళ్యాణమండపం ప్రారంభోత్సవం సందర్బంగ మండప నిర్మాణం కోసం దఫదఫాలుగా ఇప్పటికే మూడున్నర లక్షలు రూపాయలు ఇవ్వగా మిగతా లక్షా యాభై వేల రూపాయల చెక్కు బుధవారం అందజేసారు. మొత్తం ఐదు లక్షల రూపాయలు విరాళం ఇచ్చారని నరసింగరావు తెలిపారు. గురువారం కేటిబి కళ్యాణ మండపం ప్రారంభోత్సవం పూజలో సుబ్రమణ్యం దంపతులు కూర్చొంటారని అన్నారు. రాష్ట్ర ఐటి మంత్రి గుడివాడ అమర్నాథ్ కాపు శాసనసభ్యులు కుల పెద్దలు బారీగా పాల్గొని పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంధం వెంకట్రావు,కర్రి.నాగేశ్వరరావు,ఇందల ఈశ్వరరావు , ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



ఆరిలోవ, నవంబర్ 22, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 10 వ వార్డు 25వ సచివాలయం సుందర్ నగర్ లో మాజీ కార్పొరేటర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి జగుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి సచివాలయం పరిధిలో ఉన్న బెనిఫిషియరీ డిస్ప్లే బోర్డును ఆవిష్కరించి సభను ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన మంచిని గుర్తు చేసి మళ్లీ జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ డైరెక్టర్ కె.ఆర్ పాత్రుడు, రెవెన్యూ ఆఫీసర్ రమేష్ , సచివాలయ కన్వీనర్లు కే. కన్నబాబు, స్రవంతి, యు వి రమణ, బోండా శ్రీను, ఇట్లా వరలక్ష్మి, కె. ఎస్ చలం తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల జీవోలో సవరణలు చేయండి



**విశాఖట్నం, నవంబర్ 22, మేజర్న్యూస్:** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ విడుదల చేసిన జీవో ను సవరించాలని కోరుతూ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ కు విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. జీవో నంబర్ 535/2023లో ఉన్న కొన్ని నిబంధనలు కారణంగా అత్యధిక శాతం మంది జర్నలిస్టులు ఎటువంటి లబ్ధి పొందలేరని ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. ఒక ప్రైవేట్ హోటల్ లో బుదవారం ఆయనను కలిసిన సొసైటీ ప్రతినిధులు జీవోలో ఉన్న కొన్ని నిబంధనలను సడలించాలని కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఆర్దిక పరిస్థితి రీత్యా 60 : 40 ప్రాతిపదికన రూపొందించిన నిబంధనను అందరికీ అనువుగా ఉండేలా 90:10 నిష్పత్తిలో చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భార్య పేరున గాని భర్త పేరున గాని ఇళ్ల స్థలం, ఫ్లాట్ ,ఇల్లు ఉంటే అనర్హులని ప్రకటించడం వలన ఎనభై శాతానికి పైగా జర్నలిస్టులు నష్టపోతారని వివరించారు. ఈ నిబంధనను తొలగించేలా కృషి చేయాలని కోరారు.2023లో అక్రిడేషన్ లేని జర్నలిస్టులకు గతంలో వున్న అక్రిడేషన్ల సీనియార్టీ ప్రాతిపదికన ఇళ్ల స్థలాల కేటాయింపునకు అర్హులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఇటీవల కాలంలో జగనన్న ఇళ్ల పథకంలో గాని, టిడ్కో ఇళ్లు కానీ పొందినవారు వాటిని రద్దు చేసుకొంటే జర్నలిస్ట్ సైట్స్ కి అర్హులుగా ప్రకటించేలా సవరణ చేయాలని కోరారు.విశాఖ నగరానికి దగ్గర్లో , నివాసయోగ్యం ఉన్నచోట స్థలాల కేటాయింపు జరిగేలా చూడాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో 1/70 నిబంధన అమల్లో ఉన్నందున అక్కడ పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎదురవుతున్న అడ్డంకుల నేపథ్యంలో మైదాన ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంత్రి ని కోరారు. సొసైటీ ప్రతినిధులు తీసుకువచ్చిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ హామీ ఇచ్చారు. జీవో నెంబర్ 535లో ఎదురవుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్య ఉందని తన దృష్టికి వచ్చిందని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో ఈ విషయాలపై చర్చిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు జి .జనార్దన్ రావు, అధ్యక్షుడు బి. రవికాంత్, ఉపాధ్యక్షులు ఉమామహేశ్వర రావు,సహాయ కార్యదర్శి ఎం.చిట్టిబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొప్పన రమేష్ తదితరులు పాల్గొన్నారు

## విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళల ఆరోగ్యం పై సెమినార్



**మర్రిపాలెం, నవంబర్22, మేజర్న్యూస్:** విశాఖ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మహిళల ఆరోగ్యం పై బుదవారం సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రముఖ న్యూట్రిషియన్ డాక్టర్. కె. సూర్య దీప్తి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీలు, మహిళ అధ్యాపక సిబ్బంది ఆరోగ్యవంతంగా కావలసిన సలహాలు సూచనలు ఇచ్చి ఎటువంటి ఆహారం తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, సూచించి మహిళల సమస్యల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమం కళాశాల ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థినీలు అడిగిన సందేశాలకు డాక్టర్ వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీధర్ పట్నాయక్, ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. దయానా, మహిళా అధ్యాపక సిబ్బంది, మహిళ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ పాలనలో సంక్షేమం



**ఆనందపురం 22 మేజర్ న్యూస్** వైసీపీ ప్రభుత్వంలో అందరికీ సంక్షేమం వైసీపీ ప్రభుత్వ పాలనలో సంక్షేమం అభివృద్ధి పథకాలతో లబ్ధి చేకూరినట్లు భీమిలి ఎమ్మెల్యే మొత్తం శెట్టి శ్రీనివాసరావు అన్నారు బుధవారం మండలంలో గొట్టిపల్లి పంచాయతీలో రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి కులమతాలకు అతీతంగా పథకాలు అందిస్తున్నామని ముఖ్యంగా డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ఎక్కువగా లబ్ధి చేకూరినట్లు చేసామన్నారు తమ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఈ గ్రామానికి సంక్షేమం అభివృద్ధి కింద సుమారుగా నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు అనంతరం వైసిపిపార్టీ జెండా ఆవిష్కరించారుఅనంతరం , మొదటిరోజు483 ఇల్లుగడపగడపకు వెళ్లి , ప్రజలకు ఈ నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం అందించిన పథకాలు పాల నపై ఎటువంటిసమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకు న్నారు , ఎస్సీ కాలనీ బీసీ కాలనీ ఏతపేట గొట్టుపల్లికల్లాలో దీర్ఘకాల సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడగగా అవంతి గారి దృష్టిలో పెట్టి సమస్యలు జగనన్న కాలనీకి మినీ వాటర్ ట్యాంక్ కావాలని సిసి రోడ్లు చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడపా లవ రాజు ఆర్ఐ మణికంఠ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు , , పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం , మాజీగ్రంథాలయ చైర్మన్ మణిశంకర్ నాయుడు , సర్పంచ్ , గంటా జగదీశ్వరరావు ప్రెసిడెంట్, వైస్ ఎంపీపీ పాండ్రంకి శీను , రామకృష్ణ స్వామి భీమిలి యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట జగన్, మార్కెట్ డైరెక్టర్ రౌతు శ్రీను, వార్డ్ మెంబర్లు సచివాలయం స్టాఫ్ గృహ సారథులు కన్వీనర్లు పాల్గొన్నారు

## 40 లక్షలతో అంగన్వాడి కేంద్రం, సిసిరోడ్లుపనులుకు శంకుస్థాపన



ఆనందపురం 22: మేజర్ న్యూస్ ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీ పరిధిలోని ప్రకృతి వానిపాలెంలో 40 లక్షల రూపాయలతో అంగన్వాడీ కేంద్రం, సి సి రోడ్డు ఏర్పాటుకు సర్పంచ్ బి ఆర్ బి నాయుడు శంకుస్థాపన చేశారుప్రకృతి వానిపాలెం లో అంగన్వాడీ కేంద్రం, సిసి రోడ్డు ఏర్పాటుకు భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు సహకారంతో గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు,10వ వార్డు మెంబర్ అక్రమాని ఆదినారాయణ , అంగన్వాడి టీచర్ అక్రమాని రమణమ్మ,పలబాల రమణ, రోము శ్రీను కొలగాని సంతోష్ , కొల్లి కనకరాజు నీలాంతి వెంకట్రావు, యు .పేరయ్య తదితరరులు పాల్గొన్నారు

## పద్మనాభం మండలంలో జగనన్నకు చెబుదాము



**పద్మనాభం, నవంబర్ 22, మేజర్న్యూస్ :** పద్మనాభం మండల కాంప్లెక్స్ లో ఉన్న వెలుగు కార్యాలయంలో బుదవారం జిల్లా కలెక్టర్ పి. మల్లిఖార్జున ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాము కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా జె.సి.విశ్వనాథన్, భీమిలి డివిజన్ ఆర్.డి.ఒ. భాస్కరరెడ్డి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి పలు సమస్యలపై ధరఖాస్తులను స్వీకరించి పరిశీలించారు. అనంతరం సంబందిత శాఖల అధికారులకు ఆ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఫించన్లు, పట్టాదారు పాసపుస్తకాలు, రోడ్లు బాగుచేయాలని, గతంలో జగనన్న కాలనీల నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తదితర సమస్యలపై లబ్దిదారులు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు వేణుగోపాల్, ఎం.డి.ఒ. ఎం.విజయకుమార్, పలు జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆస్కా నేషనల్ సెక్రటరీగా బాలభాను



**ఆనందపురం.నవంబర్ 22. మేజర్ న్యూస్ :**, మండలంలోని సోంట్యాం గ్రామానికి చెందిన కట్టమురి బాలభాను ఆస్కాలో నేషనల్ సెక్రటరీగానియమితులయ్యారు బాలభాను 5వ డాన్ బ్లాక్ బెల్ట్ సీనియర్ మాస్టర్గా మార్షల్ ఆర్ట్స్ లో సాంట్యాం గ్రామంలో ఇండోర్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నారుఈ మేరకు ఆస్కాలో నేషనల్ సెక్రటరీగా కమిటీలో నియమితులైనట్లు పేర్కొన్నారు.ఈ మేరకు మార్షల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు సుమన్ అభినందించార న్నారు. తమపై నమ్మకంతో సెక్రటరీగా నియమించి నందుకు గ్రామీణ ప్రాంతాల్లో మార్షల్ ఆర్ట్స్ నలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి నైపుణ్యం పెంపొందించడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డి పై సెక్షన్ 124 ఎ, సెక్షన్ 409 ప్రకారం కేసులు నమోదు చేయాలి



**విశాఖట్నం, నవంబర్ 22, మేజర్న్యూస్:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన రాబోయే జన్మదినం అంటే డిసెంబర్ 21వ తేదీన జైలులో జరుపుకుంటారని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. ఎందుకంటే రాష్ట్రంలో ఓట్లను అక్రమంగా.. వలంటీర్ల సాయంతో తొలగించిన ముఖ్యమంత్రి ప్రధాన నిందితుడని రామ్ ఆరోపించారు. ఇదే విషయమై ఆయన గాజువాకలో మీడియాతో మాట్లాడుతూ.. వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎన్నికలలో ఓడిపోతానని భయం పట్టుకుందన్నారు. ఈ నేపథ్యంలోనే ఎవరైతే పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారో వారిని వాలంటీర్ల సాయంతో గుర్తించి వారి ఓట్లను తొలగించాలన్నారు. ఈ దుస్థితి ఒక్క విశాఖపట్నంలోనే లేదని.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జరగాయని రామ్ తెలిపారు. జిల్లా ఎలక్ట్రోల్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు కూడా ఓట్ల తొలగింపు స్కామ్ లో భాగస్వాములేనని ఆరోపించారు. ఈ పరిస్థితులలో రాష్ట్రంలో మొత్తం ఓట్లు అన్నింటిని రద్దుచేసి.. నూతనంగా ఓటర్ల జాబితాను తయారు చేయాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. కాగా ఓట్ల తొలగింపు అక్రమాలకు సంబంధించి.. తన వద్ద సాక్షాధారాలు ఉన్నాయని, వాటిని రాష్ట్రపతికి మాత్రమే అందజేస్తానన్నారు. ప్రజలను మోసానికి ద్రోహానికి గురిచేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై సెక్షన్ 124 ఎ, సెక్షన్ 409 ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మరోవైపు రాష్ట్రంలో అక్రమంగా ఓట్ల తొలగింపు ప్రక్రియకు సంబంధించిన విషయాన్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.విష్ణుకుమార్ రాజుకు వినతిపత్రం అందజేశారు.

## సచివాలయాన్ని ప్రారంభించిన నగర మేయర్



**విశాఖట్నం, నవంబర్ 22, మేజర్న్యూస్:** ప్రజలకు మెరుగైన సేవలను, మౌళిక సదుపాయాలను అందించడమే ముఖ్య లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. బుధవారం ఆమె మూడవ జోన్ 14 వ వార్డు పరిధిలోని నరసింహ నగర్ లో సుమారు రూ .35.32 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ఉత్తర నియోజకవర్గ సమనీయకర్త కేకే రాజు, వార్డు కార్పొరేటర్ కతారి అనిల్ కుమార్ రాజు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకే పాలన అందించాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను స్థాపించారని తెలిపారు. ప్రతి వెయ్యి నుండి 15 వందల ఇళ్లకు ఒక సచివాలయాన్ని స్థాపించారని, వాటికి ప్రభుత్వం భవనాలను సమకూర్చడం జరుగుతుందని, అందులో భాగంగా 14వ వార్డు నరసింహనగర్ లో సుమారు రూ.35.32 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించామన్నారు. వార్డు కార్యదర్శులు సోదర భావంతో తమ వద్దకు వచ్చే వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ఇటు సచివాలయ వ్యవస్థకి, అటు ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు వస్తుందని తెలిపారు. జగనన్న ఆశయ సాధనకు ప్రతీ కార్యదర్శి విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, వైయస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిగ్రామంలో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటుకు శంఖుస్థాపన చేసిన ఎంపీపీ రాంబాబు.



**పద్మనాభం, నవంబర్ 22, మేజర్న్యూస్:**మండలంలో మద్దిగ్రామంలో తాగునీటి సౌకర్యార్ధం ఇంటింటికి కుళాయిలు ఏర్పాటుకు ఎంపీపీ కె.రాంబాబు శంఖుస్థాపన చేసారు. బుధవారం గ్రామంలో రాష్టానికి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా జలజీవన పధకంలో బాగంగా ఇటీవల విడుదలైన సుమారు 19 లక్షల రూపాయలతో ఆయన గ్రామంలో శంఖుస్థాపన చేసారు. నెల రోజలలో ఈ కుళాయిలు ఏర్పాటు పూర్తివుతుందని ఆయన తెలిపారు.అలాగే ఈ పంచాయతీ మధుర గ్రామమైన తునిపాలం గ్రామంలో కూడా జలజీవన పథకం నిధులు 8 లక్షలతో ఇటీవల కుళాయిలు ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. అనంతరం గ్రామ రచ్చబండ వద్ద ఏర్పాటు చేసిన వైసీపీ జెండను ఎగురవేశారు. అలాగే గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయంను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గతంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమానికి ఇచ్చిన నిధులను తెలిపే బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు, యూత్ అధ్యక్షుడు బి.సత్యనారాయణ, పి.ఎ.సి.ఎస్.చైర్మెన్ బి.శ్రీనివాస్, నాయకులు ఎర్రినాయుడు, ప్రకాష్, అధికారులు, వార్డు సభ్యులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కె.జి.బి.వి. పారశాలను సందర్శించిన జిల్లాస్థాయి అధికారులు



**పద్మనాభం, నవంబర్22, మేజర్న్యూస్:** పద్మనాభం మండల కాంప్లెక్స్ సమీపంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న కె.జి.బి.వి.పాఠశాలను సి.ఇ.ఒ.పోలినాయయడు, బి.సి.సంక్షేమ శాఖ అధికారులు జ్యోతి, శ్రీదేవి, ఐ.సి.డి.ఎస్. అధికారిణి శ్రీదేవి, సమగ్ర శిక్ష ఎ.పి.సి. శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సి.ఇ.ఒ.పోలినాయుడు మాట్లాడుతూ ఎన్ని ఒడుదొడుకులు , ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యంను సాధించాలని ఆయన ఉద్బోదించారు. అలాగే మంచి అలవాట్లు కలిగిన వారితో స్నేహం ఏర్పరచు కోవాలని ఆయన అన్నారు. పదివ తరగతిలో జిల్లాకు ప్రథమ స్థానంలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.జి.బి.వి. పాఠశాల అధికారిణి గ్రేసలిల్లీ, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చామంతిపురంలో ఉపాధి పనులపై గ్రామసభ



**మాకవరపాలెం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం లోని చామంతిపురంలో రూ.65 లక్షలతో ఉపాధి పనులు చేపట్టనున్నట్టు సర్పంచ్ బడ్డు గోవింద తెలిపారు. 2024-25లో చేపట్టేందుకు గుర్తించిన కొత్త పనులపై బుధవారం ఉపాధి అధికారులు గ్రామసభ నిర్వహించి పనుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా గోవింద మాట్లాడుతూ ప్రతి కూలీకి 100 రోజుల పని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబాలను ఆదుకోండి

### వైవి సుబ్బారెడ్డి గారికి వినతిపత్రం అందజేసిన పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

**చింతపల్లి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** వివిధ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహకారం ప్రభుత్వం నుంచి అందించాలని కోరుతూ పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి కి విన్నవించారు. విశాఖపట్నంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సుబ్బారెడ్డి ని భాగ్యలక్ష్మి మర్యాదపూర్వక కలిసి వినతి పత్రాన్ని అందించారు. పాడేరు మండలం సలుగు గ్రామానికి చెందిన పూలం నూకరాజు వరి కోతల నిమిత్తం వెళ్తున్న క్రమంలో జరిగిన వ్యాన్ బోల్తా పడ్డ ప్రమాదంలో మృతి చెందారు. రెండు రోజుల క్రితం చింతపల్లి మండలం అన్నవరం గ్రామంలో అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి గెమ్మిలి నిత్య కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఈ విషయంపై వైవి సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించారు. అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తనను ఎంతో భాధించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ నుంచి వారికి ఆర్థిక సహకారం అందేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

## ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్‌కు స్థలముకే టాయింపు

### - రవాణా శాఖ అధికారులకు అప్పగించిన రెవెన్యూ అధికారులు - భూమిని స్వాధీనం చేసుకున్న ఎంవిఐ కాశీరాంనాయక్



**గరుగుబిల్లి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ కు అవసరమైన దాదాపు 5 ఎకరాలను మండల తహసిల్దార్ కార్యాలయం అధికారులు పార్వతీపురం రవాణాశాఖ అధికారులకు బుధవారం అప్పగించారు. మండల పరిధిలోని నాగూరు గ్రామ సమీపంలోని గతంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలములు పంపిణీ నిమిత్తం భూమిని సేకరించారు. అయితే ఇళ్ల స్థలములకు కేటాయించగా మరికొంత భూమి ప్రస్తుతం ఖాళీగా ఉంది. ఈమేరకు గతంలో పార్వతీపురం రవాణా శాఖ అధికారులు ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ నిమిత్తం ఐదు ఎకరాల స్థలమును కేటాయించాలని కోరుతూ రెవెన్యూ శాఖ అధికారులకు ప్రతిపాదనలను అందజేశారు. రవాణాశాఖ అధికారులు అందజేసిన ప్రతిపాదనల మేరకు జిల్లా అధికారుల అనుమతితో ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ కు నాగూరు గ్రామంలో ఐదు ఎకరాల స్థలమును కేటాయించడం జరిగిందని మండల తహసిల్దార్ గేదెల వెంకట జనార్ధన్ తెలిపారు. తహసిల్దార్ సూచనలు మేరకు బుధవారం పార్వతీపురం ఎం వి ఇన్స్పెక్టర్ కాశీరాంనాయక్ కు మండల సర్వేయర్ బి శ్రీనివాసరావు స్థలమును అప్పగించారు. ఇది ఇలా ఉండగా రవాణా శాఖకు ప్రస్తుతం కేటాయించిన స్థలంలో ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ తో పాటు భవిష్యత్తులో వాహనాల ఫిట్ నెస్ ను ఇక్కడే తనిఖీ చేయనున్నారు. డ్రైవింగ్ లైసెన్సులు నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న వారికి ఇక్కడే తనిఖీలను చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ వెలగాడ నాగరాజు, సిబ్బంది మందరాడ సుధాకర్ తదితరులు ఉన్నారు.

## గుడివాడ గురునాధ రావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న -కె.కె రాజు



**అక్కయ్యపాలెం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రివర్యులు దివంగత శ్రీ గుడివాడ గురునాధ రావు వర్ధంతి సందర్భంగా విశాఖపట్నం, ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న గుడివాడ గురునాధ రావు విగ్రహం నందు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ జయంతి కార్యక్రమంలో విశాఖ,అనకాపల్లి, విజయనగరం జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి రెడ్డి రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ శ్రీమతి హరివెంకట కుమారి, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు,మాజీ శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులుతో కలిసి పాల్గొని గుడివాడ గురునాదరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు

## నాగులపల్లి లో ఊర కాలువ పూడికతీత పనులు



**మునగపాక, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** ఎట్టకేలకు నాగులాపల్లిలో ఊర కాలువ పూడిక తీత పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. శాసనసభ్యులు యు. వి రమణ మూర్తి రాజు గడపగడపకు ప్రచారంలో ప్రజలందరూ ఊరకాలువ పూడిక తీయించి రైతులకు మేలు చేయాలని, మేము గత ఎనిమిది సంవత్సరాలుగా క్లీనింగ్ లేనందున చాలా ఇబ్బందులు పడేవారిమని ఎమ్మెల్యే దృష్టి తీసుకు రావడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు 15 వ ఆర్థిక సంఘ నిధుల తో పూడికతీతను, పిచ్చి తుప్పలను క్లీనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ చిందాడ దేవి, ఎంపిటిసి మల్లకాసి సురేష్, సూపర్ సర్పంచ్ సింగర్ రాజ్, యువ నాయకులు బొడ్డేడ బుజ్జి కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఏఎల్ పురంలో కామ్రేడ్ వెంకటరమణ సంస్మరణ సభ



**గొలుగొండ, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం ఏఎల్ పురం అంబేద్కర్ కాలనీలో బుధవారం సిపిఐ మాజీ ఎంపిపి, కామ్రేడ్ బొడ్డు వెంకటరమణ సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థి,యువజన రంగంలో పనిచేసి స్నేహితులు, బంధువులతో స్నేహపూర్వకంగా ఉంటూ ప్రజానాట్యమండలి గాయకుడిగా, కమ్యూనిస్టుగా మంచి పేరు సంపాదించుకున్నారు. 2006లో గొలుగొండ మండల ఎంపిపిగా పని చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అందరికీ వెన్నుదన్నుగా ఉంటూ సేవలందించారని కొనియాడారు. ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, మండల కార్యదర్శి మేకా భాస్కర్ రావు, పి.బాలరాజు, కె.రాంబాబు, కొయ్యూరు మండల సిపిఐ నాయకులు, మాజీ సర్పంచ్ కూడా కొండమ్మ, వియ్యపు నానాజీ, ఇరువాడ రాజు, చల్లా రాజు,ప్రజా సంఘ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

## మృతి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

### ఎంపీపీ కోరారు అనూష దేవి జడ్పిటిసి పోతురాజు బాలయ్య



**చింతపల్లి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** అన్నవరంలో జరిగిన సంఘటన లో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి రీతికా కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం గా ఉండాలని చెప్పిన గౌరవ శాసనసభ్యులు భాగ్యలక్ష్మి అదే క్రమంలో ఆ కుటుంబానికీ అండగా ఉంటామని ప్రభుత్వం నుండి వచ్చే సహాయం కోసం గౌరవ కలెక్టర్ తో మాట్లాడం జరిగిందని గౌరవ కలెక్టర్ తాత్కాలిక గా కొంత సహాయం అందించేదాని అంగీకారం తెలిపారన్నారు. అదేవిదంగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ పరంగా వచ్చే అన్నీ రాయితీ లా కోసంలా కృషి చేస్తామని గౌరవ శాసనసభ్యులు భాగ్యలక్ష్మి అన్నారు.ఆసంధర్భం గా తమ వంతు సహాయం గా గౌరవ శాసనసభ్యులు 10,000 రూపాయలు, ఎం పి పి కోరాబు అనూసదేవి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య 5000 రూపాయిలు నిత్యావసర వస్తువుల అందజేసారు.

## ఉద్దవోలులో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

### ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు



గరుగుబిల్లి, నవంబర్ 22, మేజర్‌న్యూస్: పార్టీలక తీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు అన్నారు. మండల పరిధిలోని ఉద్దవో లు గ్రామములో బుధవారం మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయాల పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన సంక్షేమ పథకాలు బోర్డు ఆవిష్కరణతో పాటు జెండాను ఎగురు వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామారావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము అందించలేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. అలాంటి నాయకుడు సీఎంగా ఉంటే ప్రతి ఇల్లు సుభిక్షంగా ఉంటుందన్నారు.ఇచ్చిన మాట కన్నా ఎక్కువ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్న ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్ డి ఎల్ గోపాల రావు, ఎంపీడీవో కార్యాలయం ఏవో నాలి అర్జునరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గులిపల్లి శ్రీనివాసునాయుడు, బాణాల సురేష్, గ్రామపంచాయతీ కార్యదర్శులు అద్దూరి లలిత కుమారి, చింతల వెంకటకురి మినాయుడు, గ్రామ సచివాలయాల ఎంఎల్ఓ పెరుమాళ్ళ వాసుఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## వాడ్రాపల్లిలో ఉపాధి హామీ పథకం గ్రామసభ



**మునగపాక, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** వాడ్రాపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల కోసం గ్రామసభ బుధవారం జరిగింది. గ్రామ సర్పంచ్గ కాండ్రేగుల నూకరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులు గురించి కూలీలతోనూ అధికారులతోనూ సచివాలయ సిబ్బందితోనూ సమీక్ష నిర్వహించి పనులు చేపట్టడం అభినందనీయమన్నారు ఉపాధి పథకం ద్వారా కూలీలకు ఉపాధి గ్రామంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యద ర్శి తరుణశ్రీ, ఎన్ఆర్ఈజీఎస్ ఆఫీసర్లు సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మల్ల ప్రసన్న, సచివాలయం కన్వీనర్లు పెతకం శెట్టి రామ జోగినాయుడు మల్ల జోగారావు , గృహసారథులు పాల్గొని ఈ యొక్క గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ ఒక్క గ్రామ సభ ముఖ్య ఉద్దేశ్యం గ్రామ అభివృద్ధి మరియు ఎన్ఆర్ఈజీఎస్ పనితీరు, అలాగే గ్రామంలో అభివృద్ధి పనుల గురించి అందరూ సమక్షంలో చర్చించడం జరిగింది.

## దాతల సహాయంతో అనాథ వృద్ధుడుకు అంతిమ సంస్కారం

**రావికమతం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయము పక్కన అచేతన స్థితిలో పడి ఉన్న వృద్ధుడు బుధవారం తెల్లవారుజామున మరణించాడు మానవత్వమా ఎక్కడ నీ చిరునామా శీర్షికన ఈనెల 20న సూర్య దినపత్రికలో గడచిన ఆరు నెలలుగా కదలలేని స్థితిలో వృద్ధుడు పడి ఉన్నారని కథనం వెలువడిన విషయం తెలిసిందే ఈ కథనం చదివిన మానవత వాదులు ఈ వృద్ధుడుకు వైద్య సహాయం అందించాలని ప్రయత్నించినప్పటికీ అప్పటికే అంతిమ గడి యలకు చేరుకోవడంతో ఎటువంటి సహాయం చేయలేకపోయారు ఈ నేపథ్యం లో బుధవారం తెల్లవారుజామున తలారి శేషుబాబు అనే మండల కేంద్రానికి చెందిన అనాధ వృద్ధుడు మరణించాడు సమీపంలో ఉన్న దాతలు ఆర్థిక సహాయంతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.

## జనసేన నాయకుడు ఎంపీటీసీ పాలిపీని శ్రీనివాసరావు ఆర్థిక సహాయం



**మునగపాక, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** నాగవరం గ్రామానికి చెందిన గిన్నె ప్రవీణ్ భార్య అనారోగ్య కారణాల వల్ల చనిపోయారు.అప్పటి నుండి వీళ్ళ కుటుంబం ఆర్థిక ఇబ్బందులలో మునిగిపోయినది. ఈ విషయాన్నీ గమనించిన జనసేన నాయకుడు స్థానిక ఎంపీటీసీ సభ్యుడు పాలిపిని శ్రీనివాసరావు గిన్నె ప్రవీణ్ భార్య చనిపోయిన్నప్పుడు ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చి ఉన్నారు. దీంతో ఆమె కూతురు పెళ్లికి 25,000 రూపాయలు సహాయం చేసారు. . ఈ విషయంలో స్థానిక నాగవరం ప్రజలు శ్రీనివాసరావు చేసిన మంచి పనికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగవరం గ్రామ పెద్దలు, నాగవరం జనసేన నాయకులు,కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## పక్కాప్రణాళికతో ధాన్యం కొనుగోలు

### - ధాన్యం తరలించే ట్రాక్టర్లకు జిపిఎస్ - తహసిల్దార్ జీవిజనార్దన్ వెల్లడి



**గరుగుబిల్లి, నవంబర్ 22, మేజర్ న్యూస్:** ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యమును తరలించే ట్రాక్టర్లకు జిపిఎస్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మండల తహసిల్దార్ గేదెల వెంకటజనార్ధన్ అన్నారు. మండల తహసి ల్దార్ కార్యాలయంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతు పండించిన వరి పంట ప్రతీ గింజ పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మండలానికి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యంను రైస్ మిల్లులకు తరలించేందుకు ప్రస్తుతం 62 ట్రాక్టర్లకు జిపిఎస్ ను ఏర్పాటు చేయడం జరిగింద ని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుం డా ప్రతీ ధాన్యము గింజను కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపడుతు న్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో దళారీ వ్యవస్థ, మిల్లర్ల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నేరుగా పారదర్శకంగా రైతులు నష్టపోకుం డా కొనుగోలు చేస్తుందన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ధాన్యం తర లించేందుకు రైతులు సొంత లేదా వేరే రవాణా వాహనాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే జిపిఎస్ పరికరా న్ని తప్పకుండా అమర్చుకోవాలని సూచించారు. లేని పక్షంలో రవాణా చార్జీలు ప్రభు త్వం చెల్లించదని వివరించారు.రైతు భరోసా కేంద్రం వద్ద నిర్ధారించిన ధాన్యం లోని తేమ సామర్థ్యం, మిల్లర్లు తనిఖీ చేసిన ధాన్యం తేమ సాంద్రత శాతం రైతుల కు ఇబ్బంది లేకుండా ఒకే విధంగా నమోదు చేయాలన్నారు. రైతులు గోనే సంచు లు ఏర్పాటు చేసుకున్నట్లయితే వాటి చార్జీలను చెల్లించడం జరుగుతుందన్నారు. పక్క రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం కొనుగోలు జరగకుండా అడ్డుకట్ట వేయడానికి ఈ క్రాప్ లో నమోదు చేసుకున్న రైతుల వద్ద నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు లో రైతుల బయోమెట్రిక్ నమోదు తప్పనిసరిగా చేయాలన్నారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### - విజయవంతంగా వైఏపీనీడ్ జగన్ కార్యక్రమం -ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడు



**గరుగుబిల్లి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మరియు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిశ ర్ల బాపూజీనాయుడులు అన్నారు.విప్లవాత్మక పాలనతో గత నాలుగున్నర సంవత్సరా లుగా ప్రతి ఇంటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా,లబ్ధి చేకూర్చిన మేలును ప్రస్తుతం గ్రామ సచివాలయాల పరిధిలో చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో వివరించాలని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ప్రజలకు జగనన్న ప్రభుత్వం చేసిన మేలును వివరించడమే లక్ష్యముగా ఆంధ్రప్రదేశ్ జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని ఉద్దవోలు సచివాల యం పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్ర మంలో పాల్గొన్న ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు మాట్లాడుతూ గతంలోని తెలుగు దేశం ప్రభుత్వం పాలనకు,ప్రస్తుత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించా లని అదేవిధంగా మేలుజరి%శీ% గిందంటేనే వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.సంక్షేమమే అభివృద్ధి అని నిరూపించి, విద్య,వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులతో మేలు చేసిన జగన్మోహన రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని పేర్కొన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో బడుగుల రాజ్యాన్ని స్థాపించార న్నారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వనన్ని పదవులు,పథకాలు అందించార న్నారు. ఆయా వర్గాలు వారు ఎల్లవేళలా సంతోషంగా ఉండాలంటే మళ్ళీ జగన్ సీఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బా ణాల సురేష్, గులిపల్లి శ్రీనువాసనాయుడు, చింతల మల్లినాయుడు, బొంగు కోటే శ్వరరావు, గ్రామ సచివాలయాల ఎంఎల్ఓ పెరుమాళ్ళ వాసుఆచారి తదితరులు పాల్గొన్నారు.

## కనీవినీఎరుగని అభివృద్ధిచేశారు కాబట్టి తిరిగి జగన్మోహన్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలి

### వైసిపి జిల్లా అధ్యక్షుడు బోడ్డేడ ప్రసాద్



**మునగపాక, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** గతంలో ఎన్నడు చూడని అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో చూస్తున్నామని అందుకే తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మళ్లి ఎన్నుకోవాలని అనకాపల్లి వైసీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. బుధవారం మునగపాక సచివాలయం -2 పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే నినాదంతో చేపట్టినటువంటి కార్యక్రమంలో ముందుగా సచివాలయ పరిధిలో చేసినటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల బోర్డు ఆవిష్కరించడం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమంలో గ్రామ ప్రజలను సచివాలయ కన్వీనర్లను గృహసారుదులను వాలంటీర్లు ఉద్దేశించి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనకాపల్లి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాదు మాట్లాడారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి ,జడ్పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణ, మండల జెసిఎస్ కన్వీనర్ పొలిమేర పూర్ణచంద్ర గణేశ్వర రావు, గ్రామ శాఖ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ మహేష్, ,ఎంపీటీసీ సూరిశెట్టి రాము, బోడుకుర్తి గణేష్, గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, సచివాలయ కన్వీనర్లు టెక్కలి వీరకొండలరావు, భేశెట్టి ధన శ్రీను, బొడ్డేడ అప్పలనాయుడు, ఆడారి అనురాధ ,మండల మహిళా పార్టీ అధ్యక్షురాలు సీరా రవణమ్మ, మండల యువజన విభాగం అధ్యక్షులు మొల్లేటి వినోద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మందా రాము, మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి కనక లక్ష్మీ అప్పారావు, పిఏసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ కోనపల్లి రామ మోహన్ రావు, మూలపేట సర్పంచ్ బీశెట్టి గంగప్ప నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆడారి కాశి బాబు, వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు మొల్లేటి వినోద్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

## మత్స్యకారుల అభివృద్ధికి పలు పథకాలు అమలు

### - మత్స్యకారుల అభివృద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డి కృషి - ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు



**గరుగుబిల్లి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** గంగపుత్రుల సంక్షేమానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కృషి చేయడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా పలు పథకాలు మంజూరు చేయడం జరుగుతోందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడులు అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం పంచాయతీ పరిధిలోని హిక్కింవలస గ్రామంలోని జగన్నాథ పట్నాయకుని చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు మాట్లాడుతూ గడిచిన నాలుగు న్నరేళ్ళలో రాష్ట్ర బడ్జెట్లో మెరుగైన రీతిలో మత్స్య కారుల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగింద న్నారు. ఒకవైపు చేపల వేటను ప్రోత్సహిస్తూ మరోవైపు మంచి జీవనోపాధి కల్పించడంతో పాటు నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను వినియో గదారులకు అందించేందుకు చర్యలు చేపట్టడం జరిగింద న్నారు. నాణ్యమైన చేపలను వినియోగదారులకు అందుబా టులో ఉంచాలన్న ఉద్దేశంతో ఫిష్ ఆంధ్ర యూనిట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య,స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌతు రామి నాయుడు,నల్ల శ్రీరాములు నాయుడు, పెదిరెడ్డి గౌరు నాయుడు,తుమ్మగుంట శ్రీరా ములు నాయుడు,నెల్లి శ్రీని వాసరావు, పెదిరెడ్డి శ్రీనివాస రావునాయుడు, పాతిన భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గంగాదేవి పేటలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



**మునగపాక నవంబర్ 22, మేజర్‌న్యూస్:** బాబు సూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం మూలపేట పంచాయితీ. గంగాదేవి పేటలో బుధవారం జరిగింది.మండల కార్యవర్గ సభ్యులు కాండ్రేగుల నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు కొణదెల పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా .రూపొందించిన మేనిఫెస్టోను ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర అభివృద్ధికి వనరుల సమకూర్చే అనుభవం కలిగిన వ్యక్తి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మె ల్లేటి సత్యనారాయణ. మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఆడారి జనార్దన్ రావు. జెకె మాజీ వైస్ ఎంపీపీ ఉల్లంగిల గోవింద్ మండల ఐటీడీపీ ఇంచార్జ్ సరగడం యోగి నాగేశ్వరరావు యూనిట్ ఇంచార్జ్ పి రాజు నాయుడు రాపేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.